


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 260, పేజీలు - 08

ఆదివారం, ఫిబ్రవరి 2, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# రూ. 50.65,345 కోట్లతో కేంద్ర బడ్జెట్

**- పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మల సీతారామన్ - 2025-26 వార్షిక బడ్జెట్ రూ.50,65,345 కోట్లు అని ప్రకటన**

**- రక్షణ రంగానికి అత్యధికంగా రూ.4.91 లక్షల కోట్లు - ట్యాక్స్ పేయర్లకు భారీ ఊరట**





న్యూఢిల్లీ **భరత్ సింహా**: లోక్‌సభలో బడ్జెట్‌ను ఎనిమిదోసారి ప్రవేశపెట్టారు కేంద్రమంత్రి నిర్మల సీతారామన్. దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్ అంటూ బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. వ్యవసాయం, ఎంఎస్ఎంఈ, ఎగుమతులు, పెట్టుబడులు సహా ఆరురంగాల్లో సమూల మార్పులు చేశారు. వికసిత్ భారత్ కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్‌తోపాటు భూ రికార్డుల డిజిటలైజేషన్‌కు బడ్జెట్‌లో ప్రాధాన్యమిచ్చారు. హెూమ్ స్టే కల్పించేవారికి ప్రభుత్వ రుణాలు, ఐఐటీ, ఐఐఎస్సీలో కొత్తగా 10వేల ఫెలోషిప్స్‌కు బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్‌లో చేయూతనిచ్చారు నిర్మల. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్‌ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తామన్నారు. మేకిన్ ఇండియా కోసం జాతీయ స్థాయి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలకు బడ్జెట్‌లో ప్రాధాన్యమిచ్చారు. సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు బడ్జెట్‌లో అదనపు నిధులు కేటాయించారు నిర్మల. మూలధన వ్యయానికి వడ్డీ లేకుండా లక్షలన్న రోట్లు కేటాయించారు. నగరాల అభివృద్ధి కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్, అంతర్రాష్ట్ర విద్యుత్ పంపిణీ కోసం కొత్త ప్రణాళిక ప్రకటించారు. వికసిత్ భారత్ కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్‌తోపాటు భూ రికార్డుల డిజిటలైజేషన్‌కు బడ్జెట్‌లో ప్రాధాన్యమిచ్చారు.

4లో..

## భవిష్యత్ కు బ్లూ ప్రింట్ లాంటిది బడ్జెట్

**- కేంద్ర బడ్జెట్‌పై చంద్రబాబు రియాక్షన్**




**అమరావతి (ప్రశ్న న్యూస్)** 2025 కేంద్ర బడ్జెట్‌పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. కేంద్ర బడ్జెట్‌ను తాను స్వాగతిస్తున్నానంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు. ప్రజా అనుకూల, ప్రగతిశీల బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వానికి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు హృదయపూర్వక

2లో..

## గచ్చిబౌలిలో కాల్పుల కలకలం

- గచ్చిబౌలిలోని ప్రిజమ్ పబ్ కు వచ్చిన దొంగ
- పట్టుకునేందుకు పోలీసుల యత్నం
- రెండు రౌండ్లు కాల్పులు జరిపిన దొంగ
- దొంగను మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ ప్రభాకర్ గా గుర్తింపు

2లో..



## పది మంది ఎమ్మెల్యేల సైలెంట్ తిరుగుబాటు

**- తెలంగాణ కాంగ్రెస్‌లో ఏం జరుగుతోంది.?**



2లో..

## నా మాట నమ్మిన వాళ్లు బాగుపడ్డారు

- అన్నమయ్య జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన
- మోటకట్ల గ్రామంలో పెన్షన్ల పంపిణీ
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఐటీ ఉద్యోగులు, ప్రజలతో చంద్రబాబు ముఖాముఖి



**అమరావతి (ప్రశ్న న్యూస్)** అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం, సంబేపల్లి మండలం మోటకట్లలో ఎన్టీఆర్ పెన్షన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. లబ్ధిదారుల నివాసానికి వెళ్లిన సీఎం చంద్రబాబు వారికి స్వయంగా పెన్షన్ అందించారు. అంతకముందు సంబేపల్లిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మోటకట్లలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పెన్షన్ దారులు, ఐటీ ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

**- నాలెడ్జ్ పెంచుకోండి**

నాలెడ్జ్ పెంచుకుని కష్టపడి పనిచేస్తే ఆకాశమే హద్దుగా ఎదగవచ్చు. నా మాట నమ్మిన వాళ్లు బాగుపడ్డారు. ఒకప్పుడు నేను ఐటీని ప్రమోట్ చేశాను. అప్పుడు ఎవరికీ ఐటీ అంటే తెలీదు. బిల్ గేట్స్ ఇంటర్నెట్

2లో..

## ఈ బడ్జెట్ ప్రజల జేబులు నింపుతుంది

**- ప్రధాని మోదీ**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పార్లమెంటులో ప్రవేశపెట్టి కేంద్ర బడ్జెట్ 2025 ప్రభుత్వ ఖజానా నింపేందుకు కాదని, ప్రజల జేబులు నింపేందుకు రూపొందించిందని ప్రధాని మోదీ అన్నారు. గత ప్రభుత్వాలు కేవలం తమ ఆదాయాన్ని పెంచుకునేందుకే బడ్జెట్ ప్రవేశపెట్టవి, కానీ దానికి విరుద్ధంగా మేం ప్రజల కోసం బడ్జెట్ రూపొందించామన్నారు. "బడ్జెట్ అనేది సాధారణంగా ప్రభుత్వ ఖజానాను ఎలా నింపాలన్న విషయంపై దృష్టి పెడుతుంది. కానీ ఈ బడ్జెట్ దానికి ఖచ్చితంగా వ్యతిరేకం. ఈ బడ్జెట్ దేశ పౌరుల జేబులను నింపుతుంది. దేశ పౌరుల పొదుపుకు సహాయపడుతుంది. దేశ పౌరులు అభివృద్ధిలో భాగస్వాములయ్యేలా చేస్తుంది. ఈ బడ్జెట్ బలమైన పునాది వేస్తుంది" అని పన్ను శ్లాబ్‌ను రూ. 12 లక్షలకు పెంచడాన్ని ప్రస్తావిస్తూ ప్రధాని మోదీ అన్నారు.

**- 140 కోట్ల మంది భారతీయుల కోరికలను తీర్చే బడ్జెట్**

భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో నేడు ఒక ముఖ్యమైన మైలురాయి అని మోదీ చెప్పారు. ఇది 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలను నెరవేరుస్తుందని, ఇది ప్రతి భారతీయుడి కలలను నెరవేర్చే బడ్జెట్ అని తెలిపారు. యువత కోసం అనేక రంగాల్లో కేటాయింపులు ఉన్నాయని ప్రధాని మోదీ అన్నారు. స్టార్టప్ లను మరింత ప్రోత్సహించేందుకు అనేక కీలక నిర్ణయాలున్నాయని, ఈ బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి సైతం అత్యంత

2లో..

## రవాణాశాఖకు కాసుల వర్షం

**- రూ.10,46,999 కు TG 09 E 0009 ఫాన్సీ నంబర్**

2లో..




## కేసీఆర్ అంటే హిస్టరీ.. రేవంత్ అంటే లాటరీ



- దెబ్బ ఎలా ఉంటుందో వాళ్లను అడుగు
- కేసీఆర్ కొట్టిన దెబ్బ తిన్న వారిని అడగాలన్న కేటీఆర్
- రేవంత్ కమీషన్ లేకుండా పాలన చేయాలన్న కేటీఆర్
- సీఎం రేవంత్‌కు కేటీఆర్ చురకలు

2లో..

## పోలవరం, విశాఖ స్టీల్ కు ప్రాధాన్యత



**- కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి కేటాయింపులు ఇలా**

**అమరావతి / న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కేంద్ర బడ్జెట్ 2025 – 26ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టారు. మధ్య తరగతి, వేతన జీవులకు ఊరట కల్పించడం సహా రైతులు, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు. భారీ ఆదాయాన్ని

2లో..

## బీజేపీలో చేరిన 8 మంది ఆప్ ఎమ్మెల్యేలు




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కు కేవలం 4 రోజుల సమయం ఉండగా, కీలక పరిణామం చోటుచేసుకుంది. అధికార ఆమ్ ఆద్మీ పార్టీకి శుక్రవారం రాజీనామా చేసిన 8 మంది ఎమ్మెల్యేలు శనివారం బీజేపీలో చేరారు. వందనా గౌర్, రోహిత్ మెహ్రాలియా, గిరీశ్ సోని, పవన్ శర్మ, మదన్ లాల్, రాజేశ్ రిషి, భూపిందర్ సింగ్ జూన్, నరేశ్ యాదవ్ కాషాయ కండువాలు కప్పుకున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించిన

2లో..

## అడిగిందేంటి? ఇచ్చేందేంటి?

**- కేంద్ర బడ్జెట్‌పై సీఎం రేవంత్, శ్రీధర్ బాబు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. శనివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి వచ్చిన కేటాయింపులపై మంత్రులు, ఆర్థిక శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. శనివారం సాయంత్రం కమాండ్

2లో..

## ఇది రాష్ట్ర బడ్జెట్ కాదు.. కేంద్ర బడ్జెట్

**- కేంద్ర బడ్జెట్‌తో తెలంగాణకు లబ్ది - లెక్కలతో సహా చెప్పిన కిషన్‌రెడ్డి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎంతో ప్రత్యేకమైందని ఇది మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్ అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. కేంద్ర బడ్జెట్ ద్వారా తెలంగాణకు జరిగే లబ్ధి గురించి మీడియా సమావేశంలో వివరించారు. ఈ బడ్జెట్ లో కేంద్రం పేదరిక నిర్మూలన, మౌలిక వసతుల కల్పనకు కేంద్రం ప్రాధాన్యం ఇచ్చిందని ఆయన తెలిపారు. మధ్య తరగతి ప్రజలు, ఉద్యోగులకు ఎంతో మేలు చేసే బడ్జెట్ ఇది అని ఆయన పేర్కొన్నారు.

2లో..

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**- 8 మంది మావోయిస్టులు మృతి**



**ఛత్తీస్‌గఢ్ (ప్రశ్న న్యూస్)** ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్కౌంటర్ జరిగింది. ఈ ఎన్ కౌంటర్ లో 8 మంది మావోయిస్టులు మృతి చెందారు. బీజాపూర్ జిల్లా గంగలూర్ అటవీప్రాంతంలో ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. 8 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు బీజాపూర్ జిల్లా పోలీసులు అధికారికంగా ప్రకటించారు. భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఉదయం నుంచి ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్ కౌంటర్ కు

2లో..

# భవిష్యత్ కు బ్లూ ప్రింట్ లాంటిది బడ్జెట్

ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో వికసిత భారత్ దార్శనికతను బడ్జెట్ ప్రతిబింబిస్తోందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. కేంద్ర బడ్జెట్‌లో మహిళా సంక్షేమం, పేదతరగతి ప్రజలు, యువత, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చారని వివరించారు. అలాగే వచ్చే ఐదేళ్లలో అభివృద్ధి కోసం ఐదు కీలక రంగాలను గుర్తించారని చంద్రబాబు పేర్కొన్నారు. దేశ శ్రేయస్సు దిశగా ఈ బడ్జెట్ అడుగులు వేసిందని దేశాభివృద్ధి కోసం ఇదో సమగ్ర, సమ్మిళిత బ్లూప్రింట్‌గా చంద్రబాబు అభివర్ణించారు. దేశానికి వెన్నెముక అయిన మధ్యతరగతి ప్రజలకు కేంద్ర బడ్జెట్‌లో పన్నుల నుంచి ఉపశమనం కలిగించారని ప్రశంసించారు. ఈ నేపథ్యంలో కేంద్ర బడ్జెట్‌ను తాను స్వాగతిస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు జరగకపోయినా ఏపీలోని పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్, విశాఖ పోర్టుకు బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయి. పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు, పోలవరం ప్రాజెక్టు అథారిటీకి రూ. 54 కోట్లు, పోలవరం నిర్మాణానికి బ్యాలెన్స్ గ్రాంటుగా రూ.12,157 కోట్లు కేంద్ర బడ్జెట్‌లో కేటాయించారు. అలాగే విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు రూ.3,295 కోట్లు, విశాఖపట్నం పోర్టుకు రూ.730 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. ఏపీలో ఆరోగ్య వ్యవస్థల బలోపేతం కోసం రూ.162 కోట్లు, రోడ్లు, వంతెనల నిర్మాణానికి రూ.240 కోట్లు కేటాయింపులు జరిగాయి. ఇరిగేషన్, లైవ్లీ హుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టుకు రూ.242.50 కోట్లు, లెర్నింగ్ ట్రాన్స్‌ఫార్మేషన్ ఆపరేషన్‌కు రూ.375 కోట్లు, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్‌కు రూ.186 కోట్లు కేటాయింపులు జరిగాయి. ఇవి కాక జల్ జీవన్ మిషన్ పొడిగింపు, ఉడాన్ ద్వారా కూడా ఏపీకి మేలు జరుగుతుందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు.

# గచ్చిబౌలిలో కాల్పుల కలకలం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగరంలో మరోసారి కాల్పులు కలకలం రేపాయి. గచ్చిబౌలిలోని ప్రిజం పబ్‌లో ఉన్న కరుడుగట్టిన ఓ పాత నేరస్తుడిని పట్టుకునేందుకు శనివారం రాత్రి పోలీసులు అక్కడికి వెళ్లారు. పోలీసులను చూసిన నిందితుడు వారిపై రెండు రౌండ్ల కాల్పులు జరిపాడు. దీంతో ఓ కానిస్టేబుల్, బౌన్సర్‌కు గాయాలయ్యాయి. ఈ క్రమంలో చాకచక్యంగా వ్యవరించిన పోలీసులు చివరకు మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అయిన దొంగను పట్టుకున్నారు. నిందితుడి కాల్పుల్లో గాయపడిన కానిస్టేబుల్, బౌన్సర్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కాగా, కానిస్టేబుల్ వెంకట్రామిరెడ్డి తొడలోకి ఓ బుల్లెట్ దూసుకెళ్లినట్లు తెలిసింది. చికిత్స అనంతరం క్షతగాత్రుల పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. కాగా, ప్రిజం పబ్ వద్ద కాల్పులు జరగడతో ఒక్కసారిగా అక్కడ ఆందోళనకర వాతావరణం నెలకొంది. అక్కడున్నవారంతా భయాందోళనలకు గురయ్యారు. ఏం జరుగుతుంతో తెలియక పరుగులు తీశారు. చివరకు పోలీసులు నిందితుడ్ని అదుపులోకి తీసుకోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాల్పులు జరిపిన ఆ నిందితుడు మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్‌గా అని తెలిసింది.

గత కొంత కాలంగా నిందితుడి కోసం గాలిస్తున్న సీసీఎస్ పోలీసులు తాజాగా పబ్‌లో ఉన్నాడనే సమాచారంతో అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు ఆరా తీశారు.కాగా, బత్తుల ప్రభాకర్‌పై తెలుగు రాష్ట్రాల్లోని పలు పోలీస్ స్టేషన్లలో 80పైగా కేసులు ఉన్నాయని మాదాపూర్ డీసీపీ వినీత్ తెలిపారు. గచ్చిబౌలిలోని ప్రిజమ్ పబ్‌కు ప్రభాకర్ వచ్చాడనే సమాచారంతో పోలీసులు సిబ్బంది వెళ్లారు. పోలీసులను చూసిన ప్రభాకర్ కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో మాదాపూర్ సీసీఎస్ కానిస్టేబుల్ వెంకట రెడ్డికి గాయాలయ్యాయని ఆయన తెలిపారు. విశాఖపట్నం జైలు నుంచి నిందితుడు తప్పించుకుని వచ్చినట్లు సమాచారం వచ్చిందని డీసీపీ తెలిపారు. 2023 నుంచి ప్రభాకర్ పరారీలోనే ఉన్నాడని చెప్పారు. నిందితుడి వద్ద నుంచి రెండు తొపాకులు, బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నామని డీసీపీ వినీత్ తెలిపారు. గాయపడిన కానిస్టేబుల్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. దర్యాప్తు తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

# రవాణాశాఖకు కాసుల వర్షం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఖరీదైన కార్లు, బైక్‌లు కొన్నవారు వాటి రిజిస్ట్రేషన్ నంబర్లు ఫ్యాన్సీగా ఉండాలని కోరుకుంటారు. అయితే కొన్నిసార్లు ఇష్టమైన నంబర్ కోసం భారీగా ఖర్చు పెడుతూ ఉంటారు. ఇలాంటి ఫ్యాన్సీ నంబర్లు రవాణా శాఖకు భారీగా ఆదాయాన్ని సమకూర్చుతూ ఉంటాయి. ఫ్యాన్సీ నంబర్ల కోసం వాహనదారులు ఎంతైనా ఖర్చు పెట్టేందుకు సిద్ధంగా ఉంటారు. ఎంతో ఇష్టంగా కొనుక్కున్న బైక్, కార్లకు తమకు నచ్చిన నంబర్‌ను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అందుకోసం డబ్బులు ఎక్కువైనా పర్లేదు అంటూ సై అంటున్నారు.

ఈ క్రమంలోనే శుక్రవారం ఖైరతాబాద్ ఆర్టీఏకు లక్షల వర్షం కురిసింది. ఒకేరోజు మొత్తంగా రూ.38.76 లక్షల ఆదాయం ఒక్క ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయానికే వచ్చినట్లు హైదరాబాద్ జేటీసీ రమేష్ వెల్లడించారు.

శుక్రవారం జరిగిన బిడ్డింగ్‌లో ఫ్యాన్సీ నంబర్ల కోసం భారీగా వాహనదారులు ఎగబడినట్లు హైదరాబాద్ జేటీసీ రమేష్ చెప్పారు. ఇందులో ఒక్క TG 09 E 0009 నంబర్‌కు అత్యధిక ధర పలికినట్లు చెప్పారు. ఈ TG 09 E 0009 నంబర్ కోసం వెంకటేష్ గౌడ్ అనే వ్యక్తి ఏకంగా అక్షరాలా రూ.10,46,999 చెల్లించినట్లు వెల్లడించారు. ఇక ఫ్యాన్సీ నంబర్ల బిడ్డింగ్‌లో అత్యధికంగా 9 నంబర్‌కు భారీగా వాహనదారుల నుంచి డిమాండ్ ఏర్పడిందని జేటీసీ వివరించారు. ఇక TG 09 E 0009 నంబర్‌తో పాటు మరిన్ని నంబర్లు కూడా బిడ్డింగ్‌లో భారీ ధర పలికాయి.

**- అత్యధిక ధర పలికిన నంబర్లు.. వాటిని దక్కించుకున్న వాహనదారులు**

`TG 09 D 9999 నంబర్ రూ.6.26 లక్షలు– ఎటర్నల్ అవెన్యూస్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ మిటెడ్
` TG 09 E 0001 నంబర్ రూ.4,69,900 – పేరటి శ్రీనివాస్ రెడ్డి
TG 09 E 0005 నంబర్ రూ.2,43,001 – కరా కౌన్సిల్ ప్రైవేట్ లిమిటెడ్
TG 09 E 0006 నంబర్ రూ.2,25,117 – గాయజ్ జ్యువెలరీ ప్రైవేట్ లిమిటెడ్
TG 09 E 0007 నంబర్ రూ.1,58,003 – ఎస్.కే.కార్ లాంజ్
TG 09 E 0003 నంబర్ రూ.1.11 లక్షలు– వెర్ట్ లైన్ మెరైన్ బంకర్స్ ప్రైవేట్ లిమిటెడ్
TG 09 E 0027 నంబర్ రూ.1.09 లక్షలు– న్యూల్యాండ్ లేబొరేటరీస్ లిమిటెడ్
TG 09 E 0019 నంబర్ రూ.1,00,019 – సితార ఎంటర్‌ప్రైజెస్

# బీజేపీలో చేరిన 8 మంది ఆప్ ఎమ్మెల్యేలు

అనంతరం తమ రాజీనామా లేఖలను అసెంబ్లీ స్పీకర్ కు పంపించినట్టు వారు వెల్లడించారు. వీరంతా బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు బైజయంత్ పాండా, ఢిల్లీ బీజేపీ చీఫ్ వీరేంద్ర సచ్ దేవా సమక్షంలో బీజేపీలో చేరారు. ఆశ్చర్యకర విషయం ఏమిటంటే ఈ ఎనిమిది మంది ఎమ్మెల్యేలకు ఈసారి ఎన్నికల్లో టికెట్లు దక్కలేదు. ఆమ్ ఆద్మీ పార్టీ వీరి స్థానంలో కొత్త వారికి టికెట్లు ఇచ్చింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరగనుండగా, ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# అడిగిందేంటి? ఇచ్చేందేంటి?

కంట్రోల్ సెంటర్‌లో వారితో సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రం పంపిన విజ్ఞప్తులు, కేంద్రం ఇచ్చిన నిధుల వ్యత్యాసంపై చర్చించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని దీనిపై పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తామన్నారు సీఎం రేవంత్. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే పెద్ద పీట వేశారన్నారు. మిగిలిన రాష్ట్రాలను పూర్తిగా విస్మరించారన్నారు. బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ఎంపీలతో చర్చించి పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తామని సీఎం రేవంత్ చెప్పారు.

**- అడిగిందేదీ ఇవ్వలేదు: మంత్రి శ్రీధర్ బాబు**

కేంద్ర బడ్జెట్?లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు మంత్రి శ్రీధర్ బాబు. బడ్జెట్ కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలకు, ఎన్డీఏ భాగస్వామ్య రాష్ట్రాలకే దక్కాయన్నారు. కేంద్ర జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతం ఉన్నప్పటికీ ఆ మేరకు కూడా నిధులు కేటాయించలేదని మండిపడ్డారు. రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో రూ. 26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయని తెలిపారు. గతంలో కంటే ఇది 12 శాతం మేర పెరిగినా రాజకీయ కారణాలతో తెలంగాణపై చిన్నచూపు చూశారన్నారు మంత్రి శ్రీధర్ బాబు. బీజేపీకి 8 ఎంపీలను ఇచ్చిన తెలంగాణ ప్రజలకు మోడీ ప్రభుత్వం ద్రోహం చేసిందని విమర్శించారు.

సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలుమార్లు ప్రధాని మోడీ సహా కేంద్రమంత్రులను కలిసి సహాయం కోసం అభ్యర్థించారని చెప్పారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రాజెక్టు విస్తరణకు కేంద్రం వాటాగా రూ. 17,212 కోట్లు కేటాయించాలని కోరినా రూపాయి కూడా ఇవ్వలేదని శ్రీధర్ బాబు కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ శివారు మున్సిపాలిటీలకు సీఎస్ఎంపీ కింద భూగర్భ డ్రైనేజీకి నిధులు కేటాయించాలని విన్నవించుకున్నా బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.

## పది మంది ఎమ్మెల్యేల

# సైలెంట్ తిరుగుబాటు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా ఏదో జరుగుతోంది కానీ ఆ విషయాన్ని బయటకు రానివ్వడం లేదు. పది నుంచి పన్నెండు మంది ఎమ్మెల్యేలు ఓ గ్రూపుగా మారి తమ భవిష్యత్ కార్యాచరణపై చర్చించుకుంటున్నారన్న ప్రచారం గుప్పుమంది. ఈ పది మంది మొదట షాద్ నగర్ ఎమ్మెల్యే ఫామ్ హౌస్‌లో సమావేశమయ్యారని చెప్పుకున్నారు. తర్వాత ఓ స్టార్ హొటల్‌లలో చర్చలు జరిగాయని చెప్పుకున్నారు. కానీ ఎవరూ తాము సమావేశమయ్యాన్న విషయాన్ని ధృవీకరించలేదు. అలాగని ఖండించనూ లేదు. దాంతో తెలంగాణ కాంగ్రెస్ లో ఏం జరుగుతోందా అన్న చర్చ ప్రారంభయింది.సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో అధికారులెవరూ లేకపోవడంతో పార్టీ వ్యవహారాలపై చర్చించుకున్నట్లుగా చెబుతున్నారు. ఎమ్మెల్యేల అసంతృప్తి వారు గ్రూపుగా సమావేశమయ్యారన్న వార్తల కారణంగానే ఈ సమావేశం జరిగినట్లుగా తెలుస్తోంది. వారు ఏ ఉద్దేశంతో ఇలా సమావేశమయ్యారో ఇంటలిజెన్స్ రిపోర్టులను కూడా సేకరించి సీఎం రేవంత్ రెడ్డి ఆ ఎమ్మెల్యేల అంశంపై మాట్లాడినట్లుగా తెలుస్తోంది. అలా సమావేశమైన వారిలో ఎక్కువ మంది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన వారు ఉండటం ఆసక్తికరంగా మారింది.ఈ అంశంపై ఆ ఎమ్మెల్యేలకు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫోన్ చేశారని చెబుతున్నారు. ఇలాంటి సమావేశాల వల్ల తప్పుడు ప్రచారం జరుగుతుందని దీని వల్ల రాజకీయంగా ఇబ్బంది పడతారని ఆయన మందలించినట్లుగా చెబుతున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే పీసీసీ చీఫ్ లేదా సీఎం రేవంత్ రెడ్డిని సంప్రదించాలి కానీ ఇలా చేసి మీడియాకు లీకులు ఇవ్వడమేమిటని ఆగ్రహం వ్యక్తం చేసినట్లుగా చెబుతున్నారు. అయితే వారు తాము కేవలం మర్యాదపూర్వకంగానే సమావేశం అయ్యామని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్న మాటే కానీ తమకు పనులు, బిల్లులు రావడం లేదన్న అసంతృప్తిని తెలిపారని అంటున్నారు. ముఖ్యంగా కేబినెట్ లో బడా కాంట్రాక్టర్ గా ఉన్న మంత్రి అన్ని పనులను తీసుకుంటున్నారని తమకు పనులు ఇవ్వడం లేదని అదే సమయంలో తమకు రావాల్సిన బిల్లుల విషయంలో కూడా అంత పాజిటివ్ స్పందన లేదని అంటున్నారు. ఆ మంత్రితో మాట్లాడదామని ముఖ్యమంత్రితో కూడా మీ సమస్యలపై చర్చిస్తామని మరోసారి ఇలాంటి ప్రచారం జరగకుండా చూసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెలక్యేలకు చెప్పినట్లుగా తెలుస్తోంది. సమావేశంలో పాల్గొన్నారని ప్రచారం జరిగిన ఓ ఎమ్మెల్యే ఢిల్లీలో ఉన్నారు. తాను ఢిల్లీలో ఉన్నానని ఇలా ఏ ఎమ్మెల్యే గ్రూపుతోనూ సమావేశం కాలేదని ఆయన ప్రకటించారు. మరో వైపు ఈ ఎమ్మెల్యేలు కేవలం తమను ఇబ్బంది పెడుతున్న ఓ మంత్రి టార్గెట్ గానే సమావేశమయ్యారని అంతకు మించి ఏమీ లేదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. అంతేనా అంతకు మించి ఇంకేమైనా ఉందా అన్నది చర్చనీయాంశంగా మారింది.

# నా మాట నమ్మిన వాళ్లు బాగుపడ్డారు

తీసుకొచ్చాక ప్రపంచమంతా కుగ్రామంగా మారింది. ఇంటర్నెట్ వచ్చాక టెక్నాలజీలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఆనాడు ఫైల్స్ మోసుకెళ్లి అమెరికాలో ప్రముఖ కంపెనీల చుట్టూ తిరిగాను. హైటెక్ సిటీ కట్టేందుకు చాలా శ్రమించాను. ఎన్నో సమావేశాలు నిర్వహించాను. హైటెక్ సిటీ చూశాక యువతకు బాగా చదువుకోవాలని ఆశ పుట్టింది. 9 ఏళ్లలో 300 ఇంజినీరింగ్ కాలేజీలు తెచ్చాను. ఆ కాలేజీలను చూసి యువత చదువుకున్నారు. ప్రపంచమంతా మన తెలుగువాళ్లు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారు. నేడు అమెరికన్స్ తలసరి ఆదాయం 60 వేల డాలర్లు ఉంటే, అక్కడి మన తెలుగు వారి తలసరి ఆదాయం లక్షా 20 వేల డాలర్లుగా ఉంది. నన్ను అరెస్ట్ చేసినప్పుడు 80 దేశాల్లో తెలుగువారు 53 రోజులు ప్రదర్శన చేశారు. 100 దేశాల్లో మన తెలుగు వారు ఉండటం గర్వ కారణం. ఏపీని వర్క్ ఫ్రమ్ హోమ్ హబ్ గా మారుస్తాం. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో ఇంటి నుంచి పనిచేసే విధానాన్ని ఒక నినాదంగా ప్రచారం చేశాను. కో వర్కింగ్ స్పేస్, వర్క్ ఫ్రమ్ హోమ్ తో మానవ వనరుల సమర్థ వినియోగం జరుగుతుంది. భవిష్యత్ లో గ్రామాల్లో, చిన్న పట్టణాల్లో ఉన్నవారికి శిక్షణ అందించి అవకాశాలు కల్పించేందుకు స్పేస్ క్రియేట్ చేస్తాం. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో స్టార్టప్ కంపెనీలు పెడుతున్నాం. ఐదు ప్రాంతాల్లో టాటా ఇన్నవేషన్ హబ్స్ రాబోతున్నాయి. మీ ఊర్లోనే కూర్చుని పనిచేయవచ్చు. వీటితో పాటు వ్యవసాయ ఆధారిత పనులు చేసుకుంటూ అదనంగా సంపాదించవచ్చు.

**- లోకేశ్ ఆలోచనల నుంచే వాట్సాప్ గవర్నెన్స్**

యువగళం పాదయాత్ర సమయంలో లోకేశ్ ఆలోచనలు నుంచి వచ్చిందే వాట్సాప్ గవర్నెన్స్. దీని ద్వారా పౌరులకు 161 ప్రభుత్వ సేవలు అందిస్తున్నాము. ఏడు నెలల్లో చెప్పిన దానికంటే ఎక్కువ పనులు చేసి ప్రజల రుణం తీర్చుకుంటాను. నా తల్లి కష్టం ఏ ఆడబిడ్డకూ రాకూడదని దీపం పథకం పెట్టి దేశంలోనే మొదటిసారి గ్యాస్ అందించాము. ఇప్పుడు మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. త్వరలో ఇంట్లో ఎందరు పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం ఇస్తాం.
కేంద్రం ఇచ్చే నిధులతో కలిపి రైతు భరోసా కింద రూ. 20 వేలు అందిస్తాం. రూ. 6 కోట్లతో ఈ జిల్లాలో గుంతలు లేని రోడ్లు వేశామంటే మీరు ఎంచుకున్న ప్రభుత్వం ఏం చేసిందో ఈ ఒక్క ఉదాహరణ చాలు.

**- సీమ సస్యశ్యామలానికి ఎన్టీఆర్ కారణం**

ఓ వైపు ఐటీ మరోవైపు వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాము. రాయలసీమ ఇప్పుడు ఇలా అయినా ఉందంటే అందుకు ఎన్టీఆర్ కారణం. రాయలసీమలో ప్రాజెక్టులు ప్రారంభించింది ఎన్టీఆర్ అయితే నేను వాటిని ముందుకు తీసుకెళ్లాను. 2014–2019 మధ్య నీటి పారుదల ప్రాజెక్టుల కోసం రూ. 64 వేల కోట్ల వ్యయం చేశాము. గత ప్రభుత్వం నీటి పారుదల రంగాన్ని నిర్వీర్యం చేసింది. విధ్వంస పాలనపై ప్రశ్నిస్తే నన్ను అక్రమంగా జైల్లో పెట్టారు. పోలవరాన్ని గోదావరిలో ముంచేశారు. మళ్లీ డయాఫ్రం వాల్ నిర్మించాల్సిన పరిస్థితి తెచ్చారు. మీకు కులాలు, ప్రాంతాలు, మతాలు వద్దు. ఎవరు మనకు న్యాయం చేశారు, ఎవరు ముందు చూపుతో ఆలోచించారు, ఎవరి వల్ల బాగుపడ్డామో మీరు ఆలోచించగలిగారంటే ఎప్పటికీ ఈ ప్రభుత్వానికే ఓటేస్తారు అని సీఎం చంద్రబాబు అన్నారు.

## కేసీఆర్ అంటే హిస్టరీ..

# రేవంత్ అంటే లాటరీ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తప్పిదారి అడ్డిమారి గుడ్డి దెబ్బలో రేవంత్ రెడ్డి సీఎం అయ్యారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అంటే హిస్టరీ, రేవంత్ అంటే లాటరీ అని విమర్శించారు. టికెట్ కొనకుండానే లాటరీ గెలిచిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. కేసీఆర్ కొట్టే దెబ్బ ఎలా ఉంటుందో మీ గురువులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను అడిగి తెలుసుకోవాలని కేటీఆర్ చురకలు అంటించారు. పరిగి నియోజకవర్గంలోని దాస్యా నాయక్ తండాలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై, మరీ ముఖ్యంగా రేవంత్ రెడ్డిపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డికి తిట్ల పురాణం తప్ప ఏం రాదని కేటీఆర్ విమర్శించారు. కట్టె లేకుండా నిలబడు అని కేసీఆర్‌ను అంటున్న రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఒక సవాల్ విసిరారు. కేసీఆర్ కట్టె లేకుండా నిలబడతారని దమ్ముంటే కమీషన్ తీసుకోకుండా ప్రభుత్వాన్ని నడపాలని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. "కేసీఆర్ కొడితే ఎలా ఉంటుందో, నీ పాత గురువు, ఇప్పుడు నీ గురువు, ఆయన తల్లిని అడుగు" అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. కేసీఆర్‌కు, రేవంత్ రెడ్డికి ఏ విషయంలోనూ పోలిక లేనే లేదని కేసీఆర్ అంటే హిస్టరీ, రేవంత్ అంటే లాటరీ అని అన్నారు.రేవంత్ రెడ్డి కంటే ముందు చాలా మంది ముఖ్యమంత్రులుగా పని చేశారని కేసీఆర్ పేరును కాంగ్రెస్ తాత జేజమ్మలు దిగివచ్చినా మరిపించలేరని తెలిపారు. తెలంగాణ ఉన్నంతకాలం కేసీఆర్ పేరు ఉంటుందని వెల్లడించారు. కేసీఆర్‌ను అసెంబ్లీకి రమ్మంటున్న రేవంత్ రెడ్డి దమ్ముంటే లగచర్లకు రావాలని కేటీఆర్ అన్నారు. లగచర్లలో రేవంత్ రెడ్డి సంగతి ఏంటో చెప్తారని.. సెక్యూరిటీ లేకుండా రావాలని కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి వచ్చినా రాకున్నా త్వరలోనే పక్కాగా కొడంగల్‌కు దండయాత్రలా వెళ్లి మీటింగ్ పెడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.లగచర్లలో తమ భూములు తమకే కావాలని గిరిజన రైతులు కొట్లాడుతున్నారంటే అందుకు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కల్పించిన హక్కు అని తెలిపారు. రాజకీయాలు ఎప్పుడూ ఉంటాయని ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సాధారణం అని పేర్కొన్నారు. ఇంకో 4 ఏళ్లకు ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజల దయ ఎవరిపై ఉంటే వాళ్లు గెలుస్తారని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత తాము 10 ఏళ్లు పాలించామని తెలంగాణను చంటి పిల్లను సాదుకున్నట్లు కేసీఆర్ సాదుకున్నాని తెలిపారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపామని చెప్పారు. తండాలను గ్రామపంచాయతీలు చేశామని రాష్ట్రంలో కొత్త మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాలు ఏర్పాటు చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు.తెలంగాణలో 10 ఏళ్ల పాటు అద్భుతంగా అభివృద్ధిని, సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్లామని రైతుబంధు లాంటి పథకం దేశంలోనే ఎవరూ అమలు చేయలేదని వెల్లడించారు. మేనిఫెస్టోలో పెట్టకపోయినా రైతు బంధు రూపంలో రూ.73 వేల కోట్లు ఇచ్చామని రెండు దఫాలుగా రూ. 28 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసినట్లు గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ఎవరికీ డబ్బులు పడలేదని తులం బంగారం, రూ. 2500, స్కూటీలు, స్కాలర్ షిప్స్, రైతుబంధు చివరికి సఫాయి సిబ్బందికి కూడా పైసలు పడట్లేదని కేటీఆర్ విమర్శలు గుప్పించారు.

# ఈ బడ్జెట్ ప్రజలు జేబులు నింపుతుంది

ఎక్కువ ప్రాధాన్యత కల్పించామని చెప్పారు. ఈ బడ్జెట్‌ను నూతన శతాబ్దానికి మార్గదర్శకంగా అభివర్ణించిన పీఎం.. దేశీయ ఉత్పత్తులను పెంచేందుకు అనేక ప్రోత్సాహకాలను అందజేశామన్నారు. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలను మరింత బలోపేతం చేసేలా చర్యలు తీసుకున్నామని ప్రధాని వివరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను అభినందించారు. జనతా జనార్దన్ %శ%ప్రజల%రి% కోసం ఈ బడ్జెట్ ను ప్రవేశపెట్టారన్నారు. ఈ బడ్జెట్ పొదుపు, పెట్టుబడి, వినియోగం, ఆదాయాన్ని వేగంగా పెంచుతుందని ఆకాంక్షించారు. అంతేకాకుండా అణుశక్తిలో పెట్టుబడులు పెట్టడానికి ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తుందని ప్రధాని మోదీ అన్నారు. "ఈ బడ్జెట్‌లో సంస్కరణల దిశగా ముఖ్యమైన చర్యలు తీసుకున్నారు. అణుశక్తిలో ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించే నిర్ణయం చారిత్రాత్మకమైనది" అని మోదీ చెప్పారు.

# పోలవరం, విశాఖ స్టీల్ కు ప్రాధాన్యత

వదులుకొని రూ.12 లక్షల వరకూ ట్యాక్స్ మినహాయింపు కల్పించింది. అటు, ఏపీకి సైతం వరాల జల్లు కురిపించింది. పోలవరం ప్రాజెక్టుకు నిధుల కేటాయింపు సహా విశాఖ స్టీల్ ప్లాంట్, విశాఖ పోర్టుకు నిధులు కేటాయించారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి కేటాయించిన వివరాలు ఓసారి పరిశీలిస్తే..

- పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు కేటాయింపు. ప్రాజెక్టు నిర్మాణం వ్యయం అంచనా సవరణకు కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.30,436.95 కోట్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రాజెక్టులో 41.15 మీటర్ల ఎత్తు వరకు నీటి నిల్వకు ఆమోదం తెలిపింది.
- పోలవరం నిర్మాణానికి బ్యాలెన్స్ గ్రాంటుగా రూ.12,157 కోట్లు
- విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.3,295 కోట్లు
- విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు
- రాష్ట్రంలో ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ.162 కోట్లు
- లెర్నింగ్ ట్రాన్స్‌ఫార్మేషన్ ఆపరేషన్‌కు మద్దతుగా రూ.375 కోట్లు
- రాష్ట్రంలో జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్‌కు రూ.186 కోట్లు
- రాష్ట్రంలో రోడ్లు, వంతెనల నిర్మాణానికి రూ.240 కోట్లు
- అలాగే, ఏపీ ఇరిగేషన్, లైవ్లీ హుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్ రెండో దశకు రూ.242.50 కోట్లు కేటాయిస్తున్నట్లు విత్త మంత్రి ప్రకటించారు.

**- మోదీ వికసిత్ భారత్ దార్శనికత**

కేంద్ర బడ్జెట్ 2025ను సీఎం చంద్రబాబు స్వాగతించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు మధ్య తరగతి, వేతన జీవులు వెన్నెముక వంటి వారని.. అలాంటి ప్రజలకు పన్ను మినహాయింపు గొప్ప పరిణామమని తెలిపారు. ఈ బడ్జెట్ ప్రధాని మోదీ వికసిత్ భారత్ దార్శనికతను ప్రతిబింబిస్తోందన్నారు. ప్రజా అనుకూల ప్రగతిశీల బడ్జెట్‌ను నిర్మలమ్మ ప్రవేశపెట్టారని అన్నారు. మహిళలు, పేదలు, యువత, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారని రాబోయే ఐదేళ్లలో వృద్ధికి 6 కీలక రంగాలను బడ్జెట్ గుర్తించిందని చెప్పారు. జాతీయ శ్రేయస్సు దిశగా ఈ బడ్జెట్ కీలక అడుగులు సూచిస్తోందని పేర్కొన్నారు. దేశానికి సుసంపన్నమైన భవిష్యత్తును వాగ్దానం చేస్తూ సమగ్రమైన బ్లూప్రింట్‌గా పని చేస్తుందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు చంద్రబాబు అభినందనలు తెలిపారు.

**- ఆ నిర్ణయం చారిత్రాత్మకం**

కేంద్ర బడ్జెట్‌లో రూ.12 లక్షల వరకూ ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వడం చారిత్రాత్మకమని కేంద్ర మంత్రి రామ్మోహన్ తెలిపారు. ఈ నిర్ణయంతో మధ్య తరగతికి మరింత ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. 'దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అంటూ గురజాడ అప్పారావు మాటలను గుర్తు చేస్తూ విత్త మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం ప్రారంభించడం తెలుగువారందరికీ గర్వకారణం. జల్ జీవన్ మిషన్ పనులను 2028 వరకూ పొడిగించారు. దీని వల్ల రాష్ట్రంలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగునీరు అందించేందుకు ఉపయోగపడుతుంది. ఎంఎస్ఎంఈలకు బడ్జెట్‌లో ప్రాధాన్యం కల్పించారు. దీని ద్వారా ఏపీకి ప్రయోజనాలు దక్కనున్నాయి. ఉడాన్ పథకాన్ని మరో పదేళ్లు పొడిగించడంపై ధన్యవాదాలు.' అని రామ్మోహన్ పేర్కొన్నారు.

# ఇది రాష్ట్ర బడ్జెట్ కాదు..కేంద్ర బడ్జెట్

ప్రభుత్వం ఆదాయం కోల్పోతున్నప్పటికీ ప్రజల శ్రేయస్సు కోసం మోడీ సర్కార్ రూ.12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు ఇచ్చిందన్నారు. ఎంతో గొప్ప నిర్ణయం తీసుకుని ప్రజలకు ఎంతో మేలు చేసిందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా వేసిన మొదటి అడుగు అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కరోనా, ఆ తర్వాత యుద్ధాల కారణంగా చాలా దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు చిన్నాభిన్నామయ్యాయన్నారు. తెలంగాణకు ఏమి ఇచ్చారని కొందరు ప్రశ్నిస్తున్నారని అయితే ఇది రాష్ట్ర బడ్జెట్ కాదని కేంద్ర బడ్జెట్ అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు. కేంద్రం అమలు చేసే అన్నిపథకాల్లో తెలంగాణ భాగస్వామిగా ఉంటుందన్నారు. వచ్చే ఐదేళ్లలో ఎంఎస్ఎంఈలకు బడ్జెట్లో రూ.1.50 లక్షల కోట్లు కేటాయించారని తెలిపారు. ఇందులో తెలంగాణకు కూడా లబ్ధి చేకూరుతుందన్నారు. రాష్ట్రంలో 10 లక్షలకు పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయని.. దేశవ్యాప్తంగా 27 రంగాల్లో స్టార్టప్ కంపెనీలు ఉన్నాయన్నారు. వీటి కోసం రూ.10 వేల కోట్లతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. దీని ద్వారా తెలంగాణలో ఉన్న స్టార్టప్ కంపెనీలకు లబ్ధి చేకూరుతుందని కేంద్ర మంత్రి వివరించారు. 50 ఏళ్ల వరకు వడ్డీ రహిత రుణాలతో తెలంగాణ లబ్ధి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర సర్కారు ఏ సంస్కరణలు తీసుకొచ్చినా తెలంగాణ రాష్ట్రంతో పాటు ప్రజలకు ఖచ్చితంగా ఉంటుందన్నారు. కేంద్ర పథకాల పరిధిని నిధుల వాటాను బడ్జెట్ లో పెంచాలని వెల్లడించారు. తెలంగాణకు రూ.10 వేల కోట్లు రాబోతున్నాయని చెప్పారు. గిగ్ వర్కర్లకు ఐడీ కార్డులు, పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య బీమా కల్పిస్తామని బడ్జెట్ లో మోడీ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. తెలంగాణలో ఉన్న 125 అర్బన్ లోకల్ బాడీస్ కు అమృత్ పథకం కింద లబ్ధి చేకూరుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. స్వనిధి పథకం వీధి వ్యాపారులకు లబ్ధి చేకూరుతుందన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా జనవరి 16న ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో భద్రతా దళాలతో జరిగిన భీకర ఎన్‌కౌంటర్‌లో 12 మంది నక్సలైట్లు మృతి చెందారు. ఒక సీనియర్ పోలీసు అధికారి ఈ సమాచారం ఇచ్చారు. దక్షిణ బీజాపూర్ అడవుల్లో ఉదయం 9 గంటల ప్రాంతంలో భద్రతా సిబ్బంది సంయుక్తంగా నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో ఉన్నప్పుడు కాల్పులు ప్రారంభమయ్యాయని, సాయంత్రం వరకు కాల్పులు కొనసాగాయని ఆయన అన్నారు.ఈ ఆపరేషన్‌లో మూడు జిల్లాల నుండి రాష్ట్ర పోలీసుల డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, ఐదు బెటాలియన్ల కోబ్రా సిబ్బంది, సీఆర్పీఎఫ్ కు చెందిన 229వ బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు. జనవరి 12న బీజాపూర్ జిల్లాలోని మద్దీద్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో భద్రతా సిబ్బందితో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళలు సహా ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. గత ఏడాది రాష్ట్రంలో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్లలో భద్రతా దళాలు 219 మంది నక్సలైట్లను హతమార్చాయి. అంతకుముందు, ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో నక్సల్ వ్యతిరేక గస్తీలో సైనికులతో పాటు వెళుతున్న సీఆర్పీఎఫ్ కుక్క ఐఈడీ పేలుడులో తీవ్రంగా గాయపడింది.

## కేసీఆర్ జన్మదిన వేడుకలు

# ఓయూలో క్రికెట్ టోర్నమెంట్

**హైదరాబాద్** ఓయూలో తెలంగాణా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భంగా నాగారం ప్రశాంత్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్ మాజీ ఎమ్మెల్యే గాధరి కిషోర్ ప్రారంభించారు. అబద్ధపు హామీలు గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇవాలా తప్పించుకొని తిరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదిస్తూ ప్రతి ఒక్కరూ ప్రశ్నించే దిశగా ముందుకు సాగాలన్నారు గాధరి కిషోర్. ఓయూ వేదికగా మాట్లాడాల్సిన మేధావులంతా మూగబోయారన్నారు. ఓయూ అధికారుల వయోపరిమితి 60 నుండి 65 కి పెంచి రాష్ట్ర ప్రభుత్వం నిరోద్యోగుల నోట్లో మట్టికొట్టిందన్నారు. కనీసం విషయ పరిజ్ఞానం లేని వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం ప్రజల పాలిట శాపమైందని తెలిపారు గాధరి కిషోర్. ఈ కార్యక్రమంలో గెల్లు శ్రీనివాస్ యాదవ్ తో సహా పలువురు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# బ్యాంక్ రుణాల్లో వర్గీకరణ అవసరం

**గుంటూరు** బ్యాంక్ రుణాల్లో వర్గీకరణ అవసరమని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ చెప్పారు. గుంటూరులో మాట్లాడుతూ ... ఉద్యోగాల కోసం ఎస్సి వర్గీకరణ కాకుండా దళితులు, బిసిలు, ఆదివాసీలు వ్యాపారాల్లో రాణించేందుకు బ్యాంకులు సహకరించ డం లేదన్నారు. అగ్ర కులాలకు చెందిన వారికి రుణాలు ఇస్తున్నా రని, చెల్లించక పోయినా మాఫీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. సుప్రీం కోర్టు జడ్జీల పోస్టుల్లో వర్గీకరణ కావాలన్నారు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో వర్గీకరణ, సామాజిక న్యాయం జరగాలని కోరారు. 33 మంది సుప్రీం కోర్టు జడ్జీలుంటే, ఒకే సామాజిక తరగతి వారు 20 మంది సుప్రీంకోర్టు జడ్జీలుగా ఉన్నారన్నారు.

## సంపాదకీయం

# వ్యవ'సాయ' మే ప్రధానం

బడ్జెట్ గరీబ్ (పేదలు), యువత, అన్నదాత (రైతు), నారీ (మహిళలు)పై దృష్టి సారిస్తుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామ ఈరోజు తన వరుసగా ఎనిమిదో బడ్జెట్‌ను ప్రారంభిస్తూ తెలిపారు. ఈ బడ్జెట్ వృద్ధిని వేగవంతం చేయడానికి, సమ్మిళిత అభివృద్ధిని నిర్ధారించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను కొనసాగిస్తుందని ఆర్థిక మంత్రి అన్నారు. ప్రైవేట్ రంగ పెట్టుబడులను ఉత్తేజపరచడం, గృహ మనోభావాలను పెంపొందించడం, భారతదేశంలో పెరుగుతున్న మధ్యతరగతి శక్తిని బలోపేతం చేయడం దీని లక్ష్యం అని ఆమె అన్నారు. భౌగోళిక రాజకీయ ఎదురుగాలులు ప్రపంచ వృద్ధిని నెమ్మదిస్తాయని, భారతదేశ ఆర్థిక వ్యవస్థ అన్ని ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆమె తన ప్రసంగాన్ని ప్రారంభించారు. భారతదేశ అభివృద్ధి ట్రాక్ రికార్డ్ ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని తెలిపారు.తెలుగు కవి మరియు నాటక రచయిత గురజాడ అప్పారావు అన్న దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అన్న నినాదం ప్రస్తావిస్తూ సీతారామన్ బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. వ్యవసాయం, ఎంఎస్‌ఎంఈల పెట్టుబడులు, ఎగుమతులు భారతదేశ అభివృద్ధి ప్రయాణాన్ని కొనసాగించే ఇంజిన్లు అని ఆమె అన్నారు. వ్యవసాయ రంగంలో, ప్రభుత్వం ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజనను చేపడుతుందని ఆమె చెప్పారు. ఈ పథకం ఉత్పాదకతను పెంచడం, పంట వైవిధ్యీకరణను స్వీకరించడం, పంచాయతీ, బ్లాక్ స్థాయిలో పంటకోత తర్వాత నిల్వను పెంచడం లక్ష్యంగా పెట్టుకుందని ఆమె చెప్పారు. ఇది నీటిపారుదలని బలోపేతం చేయడానికి మరియు రైతులకు స్వల్ప, దీర్ఘకాలిక రుణ లభ్యతను మెరుగుపరచడానికి కూడా దోహదపడుతుందని ఆమె అన్నారు కిసాన్ క్రెడిట్ కార్డుల రుణ పరిమితిని కేంద్రం పెంచింది. ఇప్పటి వరకు ఇచ్చే 3 లక్షల రూపాయలను ఐదు లక్షల రూపాయలకు పెంచుతున్నట్టు కేంద్రం తన బడ్జెట్‌లో ప్రకటించింది. భారతదేశ సాంప్రదాయ పత్తి పరిశ్రమను ప్రోత్సహించడంపై మోదీ సర్కార్ ఫోకస్ చేసింది. పత్తి ఉత్పత్తికి 5 సంవత్సరాలలో చేయూత అందించడంపై ప్రభుత్వం దృష్టిసారించింది.జిల్లాలను అభివృద్ధి చేసి వలసలను అరికట్టేందుకు దేశవ్యాప్తంగా 100 జిలాల్లోల ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పెట్టబోతున్నట్టు ఆర్థికమంత్రి ప్రకటించారు. దీని ద్వారా 17 కోట్ల మంది రైతులకు ప్రయోజనం లభించనుంది. ప్రజలకు తక్కువ ధరకే ఎరువులు అందించేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఈశాన్య రాష్ట్రాల్లో కేంద్రం మూడు యూరియా ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నట్టు నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. ఈసారి చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమలతో పాటు స్టార్టప్‌లపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. వారి కోసం కేంద్రంలో ప్రత్యేక ఫండ్ పెట్టనుంది. ఎంఎస్ఈలు, స్టార్టప్‌లకు గరిష్టంగా 20 కోట్ల రుణాలు ఇవ్వనుంది. వారికి సైతం కిసాన్ క్రెడిట్ కార్డ్ తరహాలో ప్రత్యేక క్రెడిట్ కార్డులు జారీ చేయాలని చూస్తున్నట్లు కేంద్ర మంత్రి నిర్మల పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన ఎనిమిదవ బడ్జెట్ ప్రసంగంలో ఐదు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో అదనంగా 6,500 సీట్లు క్రియేట్ చేయబోతున్నట్టు ప్రకటించారు. ఎమి పాట్నాను విస్తరిస్తున్నట్లు తెలిపారు. "గత 10 సంవత్సరాల్లో 23 ఎమిలలో మొత్తం విద్యార్థుల సంఖ్య 65,000 నుంచి 1.35 లక్షలకు 100 శాతం పెరిగింది. 2014 తర్వాత ప్రారంభించిన 5 ఎమిల్లో 6,500 మంది విద్యార్థులకు విద్యను సులభతరం చేయడానికి అదనపు మౌలిక సదుపాయాలు కల్పించాం. " అని సీతారామన్ చెప్పారు. ఎమి, పాట్నాలో హాస్టల్, ఇతర మౌలిక సదుపాయాల సామర్థ్యాన్ని కూడా విస్తరిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీని అందిస్తామని సీతారామన్ చెప్పారు. పాఠశాలలు, ఉన్నత విద్య కోసం భారతీయ భాషా పుస్తకాల డిజిటల్ రూపాన్ని అందించడానికి ప్రభుత్వం 'భారతీయ భాషా పుస్తక్' పథకాన్ని ప్రారంభిస్తుందని ఆమె తెలిపారు500 కోట్ల వ్యయంతో విద్య కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో ఎక్సలెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు సీతారామన్ ప్రకటించారు. 2023లో వ్యవసాయం, ఆరోగ్యం, స్థిరమైన నగరాల కోసం కృత్రిమ మేధస్సులో మూడు అత్యుత్తమ కేంద్రాలను ఆమె ప్రకటించారు.రాబోయే ఐదు సంవత్సరాల్లో ప్రభుత్వం వైద్య కళాశాలలు, ఆసుపత్రుల్లో 75,000 సీట్లు పెంచే లక్షంతో అదనంగా 10,000 సీట్లు యాడ్ చేయనుంది. "మా ప్రభుత్వం పదేళ్లలో దాదాపు 1.1 లక్షల యుజి, పిజి వైద్య విద్య సీట్లు పెంచారు. ఇది 130 శాతం పెరుగుదల" అని ఆమె చెప్పారు.కొత్త పన్ను విధానంలో రూ. 12 లక్షల వరకు ఆదాయంపై పన్ను ఉండదని సీతారామన్ ప్రకటించారు. "అన్ని పన్ను చెల్లింపుదారులకు ప్రయోజనం చేకూర్చేలా బోర్డు అంతటా స్లాబ్‌లు, రేట్లు మారనున్నాయి." అని ఆర్థిక మంత్రి చెప్పారుకొత్త ఆదాయపు పన్ను పరిధిలోకి వచ్చే వారికి ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఉపశమనాన్ని ప్రకటించారు.

రూ. 12 లక్షల వరకు (నెలకు సుమారు రూ. 1 లక్ష) ఆదాయం ఉన్న వ్యక్తులను ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇచ్చారు. జీతం పొందే పన్ను చెల్లింపుదారులకు, రూ. 75,000 స్టాండర్డ్ డిడక్షన్ కారణంగా ఈ పరిమితిని రూ. 12.75 లక్షలకు పెంచారు. "మధ్యతరగతిపై పన్ను భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది, దీని వల్ల చేతుల్లో ఎక్కువ డబ్బు ఉంటుంది." అని ఆర్థిక మంత్రి సీతారామన్ పార్లమెంటులో మాట్లాడుతూ చెప్పారు. గృహ వినియోగం, పొదుపు, పెట్టుబడిపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందన్నారు. తగ్గించిన స్లాబ్ రేట్లతోపాటు, సాధారణ ఆదాయంలో రూ.12 లక్షల వరకు సంపాదించే వ్యక్తులకు పన్ను నుంచి మినహాయింపు పొందుతారు. ఫలితంగా ఈ ఆదాయంలో ఉన్న పన్ను చెల్లింపుదారులు ఎటువంటి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఉదాహరణకు, రూ. 12 లక్షల ఆదాయం ఉన్న వ్యక్తికి రూ. 80,000 పన్ను ప్రయోజనం లభిస్తుంది, ఇది ప్రస్తుత పన్ను నిర్మాణం ప్రకారం చెల్లించాల్సిన పన్నులో 100% తగ్గింపు ఉంటుంది. అదేవిధంగా రూ. 18 లక్షలు సంపాదించే వ్యక్తికి రూ. 70,000 తగ్గింపు లభిస్తుంది. అయితే రూ. 25 లక్షల ఆదాయం ఉన్న పన్ను చెల్లింపుదారుకు రూ. 1,10,000 పన్ను ప్రయోజనం లభిస్తుంది.పన్ను చెల్లింపుదారులకు స్పష్టమైన ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొత్త ప్రతిపాదనలు ప్రభుత్వానికి నష్టం కలిగిస్తాయి. మార్పుల ఫలితంగా ప్రత్యక్ష పన్నులలో (ఆదాయ పన్ను) రూ. 1 లక్ష కోట్ల నష్టం వాటిల్లుతుందని భావిస్తున్నారు. అదనంగా, ఊూ, కస్టమ్స్ సుంకాలు సహా పరోక్ష పన్నులు దాదాపు రూ. 2,600 కోట్ల నష్టం వాటిల్లుతుంది. పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కల్పించే లక్ష్యంతో ఈ కొత్త పన్ను ప్రతిపాదనలను అమలు చేయడానికి ప్రభుత్వం ఈ మొత్తాన్ని ఆదాయాన్ని వదులుకోవడానికి సిద్ధంగా ఉంది

# నేడు ప్రపంచ చిత్తడినేలల దినోత్సవం

**( పెండ్యాల రామ్ కుమార్, మంథని )**




చిత్తడినేలలు అనే పదం విన్నవారే తక్కువ . ఇక ఆ చిత్తడినేలల ప్రాముఖ్య గురించి తెలిసిన వారు బహు తక్కువ . దాను ఫలితమే అతి వేగంగా అంతరించిపోతున్న చిత్తడినేలలు , భౌగోళికపరంగా , జీవ వైవిధ్య పరంగా చిత్తడినేలలు ఎంతో కీలకమైనవి . సముదర తీరప్రాంతాలలొనైనా , నదుల ప్రాంతాలలొనైనా సంవత్సరం లో అధిక కాలము నీరు నిలిచివుండి , తోతు తక్కువగా ఉండే ప్రదేశాలను చిత్తడి నేలలు గా పిలుస్తారు . మంచినీటి , ఉప్పునీటి సరస్సులు , మడ అడవులలు కలిగిన సాగర సంగమ ప్రాంతాలు , బురద కయ్యలు , ఉప్పునీటి కయ్యలు , ప్రవాహాలు కలిగిన ప్రాంతాలు వంటివన్నీ చిత్తడి నేలల కిందకే వస్తాయి . జలవనరులు మానవాళి మనుగడకు ఎంతో కీలకం . అందుకే మానవ సంస్కృతి నదీ తీరాలలోనే విలసిల్లినది . సింధు , గంగానది , కృష్ణానదీ , గోదావరీ నదీతీరాలలోనే విలసిల్లినది . నేడు మహానగరములు గా భాసిల్లుతున్న కలకత్తా , ముంబయి , చెన్నై , టొకియో, న్యూయార్క్ వంటివన్నీ జలవనరుల ఆధారముగా ఎదిగినవే , అన్ని దిక్కులనుండి అక్కడికి ప్రజలను ఆకర్షించడానికి మూలము ఆ నగరాల ఆర్థికసంపద అయితే , ఆ ఆర్థిక సంపదను అందించినది ఆ ప్రాంతాలలో ఉన్న చిత్తడి నేలలే . ఒక ప్రాంత ఆర్థికవ్యవస్థలో చిత్తడి నేలలు కీలక పాత్ర వహిస్తాయి. సముద్రతీరం లో ఉన్న చిత్తడినేలలు ఆ ప్రదేశానికి స్థిరత్వాన్నిస్తాయి . అలల తాకిడికి ఆ ప్రాంతం దెబ్బతినకుండా రక్షిస్తాయి . నదులప్రాంతం లో అయితే చిత్తడినేలలు వరదముంపుల నుండి రక్షిస్తాయి . చిత్తడినేలలు అనేక వందల రకాల మొక్కలు , జంతువులకు మెరుగైన ఆశ్రయాన్నిస్తాయి . చేపలు , రొయ్యలు వంటి అనేక నీటిజాతులకు గుడ్లు పెట్టేందుకు , పిల్లలు ఎదిగేందుకు సౌకర్యము కల్పిస్తాయి . ఆయా ప్రాంతాలలో ఉండే నీటి నాణ్యతను పెంచడంలోనూ చిత్తదినేలలు పాత్ర వహిస్తాయి. ఆ ప్రదేశాలలోకి వదలబడిన కాలుష్యకారకాలను గ్రహిస్తాయి. ఇన్ని లాభాల్ని అందించే చిత్తడి నేలల విలువను డబ్బు రూపం లో లెక్కకడితే కొన్ని లక్షలకోట్ల రూపాయల్లో ఉంటుంది . నీటికి , భూమికి అనుసంధాన ప్రాంతంగా ఉండే ఈ చిత్తడినేలల ప్రాముఖ్యతను అర్థము చేసుకోలేకపోయిన ప్రజలు తమ ఆవాసాల విస్తరణలో చిత్తడి నేలలను మింగేయసాగారు . ముంబయి నగరం ఈ స్థాయికి విస్తరించిందంటే దానివెనక మాయమయిన చిత్తడి నేలలనేకము ఉన్నాయి . చిత్తడి నేలలు ఆక్రమించి , మట్టితో కప్పి తమ భవన నిర్మాణానికి వాడుకోవడం మొదలు పెట్టేరు . ఒకప్పుడు చిత్తడి నేల ఆడవులుగా ఉన్న ముంబయి ప్రాంతం లో నేడు కాంక్రీటు భవనాలు నిలిచాయి . ఇది కేవలము మనదేశానికి సంబంధిన సమస్యకాదు . ప్రపంచవ్యాప్తం గా పారిశ్రామిక అభివృద్ధితో తరిగిపోతున్న చిత్తినేలలను గుర్తించి అంతర్జాతీయ వేదిక ఒక ప్రత్యేక సదస్సును ఏర్పాటు చేసింది .1971 ఫిబ్రవరి 02 న చిత్తడి నేలల మీద ప్రపంచ దృష్టి మళ్ళించే సదస్సు ఇరాన్ దేశములో రామ్‌సార్ పట్టణములో జరిగింది . కాస్పియన్ సముద్రతీరం మీదున్న అ రామ్‌సార్ జరిపిన చర్చల ఫలితం గా ప్రపంచం లోని దేశాలన్నీ తమ తమ దేశాల్లోని కీలక చిత్తడి నేలలను గుర్తించి వాటి పరిరక్షణ కు అవసరమైన చర్యలు చేపట్టాలని తీర్మాణము చేసారు . ప్రత్యేక చట్టాలతో వాటిని రక్షించాల్సిన భాద్యత ప్రభుత్వాలపైన పెట్టింది . అయినా చిత్తడి నేలల మీద దృష్టి 1997 వరకు కేంద్రీకరించబడలేదు .తొలిసారిగా ప్రపంచ చిత్తడినేలల దినోత్సవాన్ని 1997 లో ఫిబ్రవరి 02 న జరిపారు . నాటి నుండి ప్రతియేటా ఈ దినోత్సవం జరుగుతోంది . ఒక్కొక్క సంవత్సరము ఒక కొత్త అంశం మీద దృష్టి పెడుతూ ఈ దినోత్సవాన్ని జరుపుతున్నారు .

## తెలుగు సినీ ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం ఏర్పరచుకున్నా

# నటుడు డైరెక్టర్ కళాతపస్వి కె.విశ్వనాథ్

**- నేడు ఆయన వర్ధంతి**

**( పెండ్యాల రామ్ కుమార్, మంథని )**

కళాతపస్వి కె.విశ్వనాథ్ దర్శకుడుగానే కాకుండా నటుడుగా కూడా తెలుగు సినీ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేకమైన పేజీలను ఏర్పరచుకున్నారు.. విశ్వనాథ్ గారి పూర్తి పేరు కాశీనాధుని విశ్వనాథ్.. ఈయన గుంటూరు జిల్లా రేపల్లెలో 1930 ఫిబ్రవరి 19న జన్మించారు. ఇక ఈయన విద్యాభ్యాసం మొత్తం అక్కడే హిందూ కాలేజీలో చదివారట. మొదట వారాహి స్టూడియోలో సౌండ్ ఆర్టిస్టుగా తన కెరీర్ ను మొదలుపెట్టిన ఈయన టాలెంట్ను నాగేశ్వరరావు గారు గుర్తించి ఆత్మగౌరవం అనే సినిమాతో డైరెక్టర్ గా అవకాశాన్ని కల్పించారు. ఆ తర్వాత ఈయన కెరియర్లో మలుపు తిప్పిన చిత్రం సిరిసిరిమువ్వ దీంతో ఈయన ప్రతిభ బయటికి వచ్చిందని చెప్పవచ్చు ఇలా ఎన్నో అద్భుతమైన చిత్రాలను తెలుగు తెరకు అందించారు విశ్వనాథ్ గారు.తెలుగు చిత్ర పరిశ్రమకు ఇంతటి గుర్తింపు తెచ్చిన విశ్వనాథ్ 50కుపైగా చిత్రాలకు దర్శకత్వం వహించారు. భారతీయ సంస్కృతికి చిహ్నమైన శాస్త్రీయ కళలను కథలుగా ఎన్నో అద్భుతమైన చిత్రాలను తెరకెక్కించారు ఈయన. జాతీయ పురస్కారం గెలుచుకొని తెలుగు సినీ పరిశ్రమలోనే ఒక చరిత్రను సృష్టించారు. ఈయన కెరియర్లు స్వాతిముత్యం స్వయంకృషి శుభలేఖ తదితర చిత్రాలు అందర్నీ ఆలోచింపజేసేలా కనిపిస్తూ ఉంటాయి. 2016లో ఈయన దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం అందుకున్నారు.



1992లో రఘుపతి వెంకయ్య పురస్కారంతోపాటు పద్మశ్రీ అవార్డును కూడా అందుకోవడం జరిగింది. ఈయన 92 సంవత్సరాల వయస్సు లో పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతు ఫిబ్రవరి 2, 2023 గురువారం రోజున హైదరాబాదులోని ఒక ప్రముఖ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ రాత్రి ఈయన మరణించారు.

# పేపర్ కప్స్‌లో టీ తాగుతున్నారా.?

## -మీకు అన్ని రోగాలే

- డిస్పోజబుల్ కప్పుల్లో టీ, కాఫీ తాగడం అంటే స్లో పాయిజన్ తాగినట్లే
- టీ దుకాణాలలో పేపర్ కప్స్‌ను బ్యాన్ చెయండి
- ఒక్కసారి తాగితే ఏమైతదని అన్న నిర్లక్ష్యం వద్దు





చాలా మందికి పేపర్ కప్స్‌లో టీ, కాఫీ తాగే అలవాటు ఉంటుంది. టీ, కాఫీ లేకపోతే రోజు గడవని వారు ఎంతో మంది ఉంటారు. రోజుకు నాలుగు నుంచి ఆరు టీ, కాఫీ లు కూడా తాగే వారు ఉంటారు. అయితే ఇటీవల పేపర్ కప్స్ ట్రెండ్ బాగా పెరిగింది. బయట టీ కొట్టుల్లో మాత్రమే కాకుండా ఇళ్లలో కూడా చిన్న చిన్న శుభకార్యాలకు పేపర్ టీ కప్స్‌ను ఉపయోగిస్తున్నారు. ఒకప్పుడు ప్లాస్టిక్ కప్స్ ఉన్న స్థానంలో ఇప్పుడు పేపర్ కప్స్ ఉపయోగం భాగా పెరిగింది. పేపర్ కప్స్‌లో టీ, కాఫీ తాగడం వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదని చాలా మంది భావిస్తుంటారు. అయితే వాస్తవం మాత్రం దానికి విరుద్ధమని నిపుణులు చెబుతున్నారు. డిస్పోజబుల్ కప్పుల్లో టీ లేదా కాఫీ తాగడం ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదని అంటున్నారు. ఒక్కసారి తాగితే ఏమైతదని అన్న నిర్లక్ష్యం వద్దు అని దీనివల్ల ఆరోగ్యంపై చాలా ప్రతికూల ప్రభావం పడుతుందని, ఆనేక రోగాలు వస్తాయని సూచిస్తున్నారు. డిస్పోజబుల్ కప్పుల్లో టీ లేదా కాఫీ తాగడం అంటే స్లో పాయిజన్ తాగినట్లే అని హెచ్చరిస్తున్నారు. ఇంతకీ ఈ గ్లాసుల్లో టీ, కాఫీ తాగడం వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం. పేపర్ కప్పులో టీ, కాఫీ పోస్తే కాగితం తడవకుండా ఉండేందుకు కాగితం కప్పులో సన్నని ఒక పొరను వేస్తారు. అయితే ఆ సన్నని పొర ప్లాస్టిక్‌తో తయారు చేస్తారు. దీనినే మైక్రోప్లాస్టిక్స్ అంటారు. ఈ మైక్రోప్లాస్టిక్స్ ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం. వేడి వేడి టీ లేదా కాఫీ పోసినప్పుడు ఆ మైక్రోప్లాస్టిక్ నుంచి చిన్న కణాలు బయటకు వస్తాయి. ఇది టీ, కాఫీ లో కలిసి పోతుంది. అలాంటి టీ ని తీసుకుంటే నేరుగా కడుపులోకి వెళ్తుంది. ఇది క్యాన్సర్‌కు దారి తీసే ప్రమాదం చాలా ఉంటుందని నిపుణులు అంటున్నారు. పేపర్ కప్పులో ఉండే మైక్రోప్లాస్టిక్ ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం. ఒక అధ్యయనం ప్రకారం, ఒక పేపర్ కప్పులో సుమారుగా 20,000 నుంచి 25,000 మైక్రోప్లాస్టిక్ కణాలు ఉంటాయి. ఇది మీ శరీరంలో హార్మోన్స్ ఇంబ్యాలెన్స్‌కు కారణమవుతుంది. అదే సమయంలో ఇది క్యాన్సర్, కడుపులో అల్సర్, గ్యాస్, కడుపు ఉబ్బడం, మలబద్దకం వంటి ఆనేక ప్రాణాంతక వ్యాధులకు కూడా దారి తీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పేపర్ కప్ మాటున దాగి ఉన్న మైక్రోప్లాస్టిక్స్ గురించి తెలియక చాలామంది పేపర్ కప్స్‌లో టీ, కాఫీ తాగుతున్నారనే చేదు నిజాన్ని ఈ అధ్యయనం బయటపెట్టింది. బయట హొటల్స్, ఫుట్ పాత్ పై పెట్టే టి బండ్ల పైనా చాలా ఉపయోగిస్తున్నారు. వాటిని బ్యాన్ చేయాలని ప్రజలు సొంతంగా పేపర్ టీ కప్పులు ఉన్న దగ్గర టీ, కాఫీ అసలు తాగవదని నిపుణులు చెపుతున్నారు.

# రూ. 50.65,345 కోట్లతో కేంద్ర బడ్జెట్

### కేటాయింపుల వివరాలు ఇవిగో..

- రక్షణ రంగం- రూ.4,91,732 కోట్లు
- గ్రామీణాభివృద్ధి- రూ.2,66,817 కోట్లు
- హెూంశాఖ- రూ.2,33,211 కోట్లు
- వ్యవసాయం, అనుబంధ రంగాలు- రూ.1,71,437 కోట్లు
- విద్యా రంగం- రూ.1,28,650 కోట్లు
- ఆరోగ్య రంగం- రూ.98,311 కోట్లు
- పట్టణాభివృద్ధి- రూ.96,777 కోట్లు
- ఐటీ, టెలికాం రంగం- రూ.95,298 కోట్లు
- ఇంధన రంగం- రూ.81,174 కోట్లు
- పారిశ్రామిక, వాణిజ్య రంగాలు- రూ.65,553 కోట్లు
- సామాజిక సంక్షేమ రంగం- రూ.60,052 కోట్లు
- శాస్త్ర సాంకేతిక రంగం- రూ.55,679 కోట్లు

### బడ్జెట్ సమగ్రస్వరూపం ఇదే

- రెవెన్యూ వసూళ్లు - 34,20,409 కోట్ల రూపాయలు
- పన్ను వసూళ్లు - 28,37,409 కోట్ల రూపాయలు
- పన్నేతర వసూళ్లు - 5,83,000 కోట్ల రూపాయలు
- మూల ధనం వసూళ్లు - 16,44,936 కోట్ల రూపాయలు
- రుణాల రికవరీ - 29 వేల కోట్ల రూపాయలు
- ఇతర వసూళ్లు - 47 వేల కోట్ల రూపాయలు
- అప్పులు, ఇతర వసూళ్లు -15,68,936 కోట్ల

రూపాయలు - మొత్తం ఆదాయం - 50,65,345 కోట్ల రూపాయలు

- మొత్తం వ్యయం - 50,65,345 కోట్ల రూపాయలు
- రెవెన్యూ ఖాతా - 39,44,255 కోట్ల రూపాయలు
- వడ్డీ చెల్లింపులు - 12,76,338 కోట్ల రూపాయలు
- మూల ధన ఆస్తుల కోసం కేటాయించిన గ్రాంట్లు
- 4,27,192 కోట్ల రూపాయలు - మూల ధన ఖాతా - 11,21,090 కోట్ల రూపాయలు
- వాస్తవ మూల ధన వ్యయం - 15,48,282 కోట్ల రూపాయలు
- రెవెన్యూ లోటు -5,23,846 కోట్ల రూపాయలు
- నికర రెవెన్యూ లోటు -96,654 కోట్ల రూపాయలు
- ద్రవ్య లోటు -15,68,936 కోట్ల రూపాయలు
- ప్రాథమిక లోటు - 2,92,598 కోట్ల రూపాయలు

### ట్యాక్స్ పేయర్లకు భారీ ఊరట..

రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు. నూతన శ్లాబ్ పరిధిలోకి రూ.12.75 లక్షల ఆదాయం దాటినవారికి రూ.12 లక్షల ఆదాయం దాటిన వారికి కొత్త పన్ను శ్లాబ్స్.

- రూ.0 నుంచి 4 లక్షల వరకు సున్నా - రూ.4
- 8 లక్షల వరకు 5 శాతం పన్ను
- రూ.8 - 12 లక్షల వరకు 10 శాతం పన్ను
- రూ.12 - 16 లక్షల వరకు 15 శాతం పన్ను
- రూ.16 - 20 లక్షల వరకు 20 శాతం పన్ను
- రూ.20 - 24 లక్షల వరకు 25 శాతం పన్ను
- రూ.24 లక్షల పైన 30 శాతం పన్ను

### ఎంత లబ్ధి జరుగుతుంది..

- రూ.8 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి రూ.30 వేల లబ్ధి
- రూ.9 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి రూ.40 వేల లబ్ధి
- రూ.10 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి రూ.50 వేల లబ్ధి
- రూ.11 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి రూ.65 వేల లబ్ధి
- రూ.12 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి రూ.80 వేల లబ్ధి
- రూ.16 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి రూ.50 వేల లబ్ధి
- రూ.20 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి రూ.90 వేల లబ్ధి
- రూ.24 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి రూ.1.1 లక్షల లబ్ధి
- రూ.50 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి రూ.1.1 లక్షల లబ్ధి

## ఏడు నెల్లలో రెండు లక్షల కోట్లు
# పెట్టుబడులు వచ్చాయి

**విశాఖపట్నం** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఏడు నెలలో 2 లక్షల కోట్లు పెట్టుబడులు కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందని రాష్ట్ర కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్,విశాఖ జిల్లా తెలు గుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు.గత ఐదు ఏళ్లలో వైసీపీ ఎం సాధించిందని ప్రశ్నించారు.

ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వైసీపీ దోచు కువడానికి ఉపయోగించిందని, జగ న్ పాలన నచ్చక 2024 ఎన్నికల్లో ప్రజలు వైసీపీని పాతాళానికి తొక్కే సారని, వైసీపీ పాలన వలన ఏపీ అభివృద్ధి 15 సంవత్సరాలు వెనక్కి వెళ్ళి పోయిందని,గత వైసీపీ పెట్టిన 22 వేలు కోట్లు బకాయిలను కూట మి ప్రభుత్వం చెల్లించిందని అన్నా రు. వైసీపీ రాష్ట్రాన్ని అప్పుల ఊబి లోకి నెట్టేసిందని,లిక్కర్ , ఇసుక లో జగన్ అండ్ కో పెద్ద మొత్తంలో దోచుకున్నారని, జగన్మోహన్ రెడ్డి ఇంట్లో పబ్జి అడుకొని రాష్ట్రాన్ని పరిపాలించారని ఎద్దేవా చేశారు.

## నేరాల నియంత్రణకు సిసి కెమెరాల ఏర్పాటు
### - కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్



**పెద్దపల్లి** నేరాల నియంత్రణకు సిసి కెమెరాల ఏర్పాటు ఆవశ్యకమని పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని ఫారెన్ స్ట్రీట్ లో పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం లో భాగంగా కాలనీలోని పలువురు ఇండ్లలలో తనిఖీలు నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని 50 బైక్ లు, 6 ఆటోలు, 4 కార్లు మొత్తం 60 వాహనాలు సిజ్ చేసినట్లు పేర్కొన్నారు. కాలనీ వాసులతో సీఐ మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని , కాలనీలో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కాలనీ లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువ త్రాలను కలిగి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలన్నారు. కాలనీ లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. యువత గంజాయి, డ్రగ్స్ కు బానిసలుగా మారకుండా కఠిన చర్యలు తీసికోవడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు, స్పెషల్ పార్టీ సిబ్బందితో పాల్గొన్నారు.

## కరీంనగర్ టూ హైదరాబాద్ రైల్వే లైన్ క్లియర్

**కరీంనగర్ :** తెలంగాణలో కనెక్టివిటీని పెంచడానికి సౌత్ సెంట్రల్ రైల్వే కీలక ప్రాజెక్టులను చేపడుతోంది. దీంట్లో భాగంగానే మానేరు నదిపై బ్రిడ్జను నిర్మించనున్నారు. విజయవాడ వద్ద కృష్ణా నదిపై నిర్మించినట్టు.. దీన్ని ప్లాన్ చేస్తున్నారు. ఇది పూర్తయితే కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు రావడం చాలా ఈజీ.కరీంనగర్‌ను సిద్దిపేట మీదుగా హైదరాబాద్‌తో నేరుగా అనుసంధానించనున్నారు. అందుకోసం మనోహరాబాద్? కొత్తపల్లి రైల్వే ప్రాజెక్టును ప్లాన్ చేశారు. దీనికి సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. వీటిల్లో భాగంగా.. సిరిసిల్ల సమీపంలో మానేరు నదిపై 2.4 కిలో మీటర్ల పొడవుతో భారీ రైలు వంతెన నిర్మించనున్నారు. దీనికి రూ.332 కోట్లు ఖర్చు కానుందని తెలుస్తోంది.ఈ వంతెన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం గోదావరి నదిపై పెద్దపెద్ద వంతెనలు ఉన్నాయి. ఇప్పుడు మానేరుపై నిర్మించే ఈ వంతెన వాటి సరసన చేరనుంది. విజయవాడలో కృష్ణా నదిపై నిర్మించిన రైలు వంతెన తరహాలో.. ఇనుప గర్డర్లతో దీన్ని నిర్మించబోతున్నారు. రైళ్లు వేగంగా వెళ్లినప్పుడు ఏర్పడే కంపన ప్రభావం పిల్లర్లపై చూపకుండా ఇనుప గర్డర్లు అడ్డుకుంటాయి. దీంతో అధికారులు ఈ డిజైన్‌కే మొగ్గు చూపారని తెలుస్తోందిమనోహరాబాద్? కొత్తపల్లి ప్రాజెక్టులో భాగంగా.. సిద్దిపేట వరకు రైలు సేవలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం సిద్దిపేట? సిరిసిల్ల మధ్య పనులు జరుగుతున్నాయి. రైలు సిరిసిల్లకు చేరుకోవాలంటే మానేరు నదిని దాటాలి. సిరిసిల్ల శివారులోనే రైల్వే స్టేషన్‌ను నిర్మిస్తున్నారు. అక్కడికి చేరుకునే మార్గానికి కేవలం 10 కిలోమీటర్ల దూరంలోనే మిడ్ మానేరు ఉంది. అక్కడ బ్యాక్ వాటర్ ప్రభావం ఎక్కువ.అన్ని పరిస్థితులను పరిశీలించిన అధికారులు.. గతంలో గరిష్ట నీటిమట్టాన్ని పరిగణనలోకి తీసుకుని.. అంతకంటే ఎక్కువ చేరినా రైలు మార్గానికి ఇబ్బంది కాని రీతిలో వంతెనకు డిజైన్ చేశారు.

నదీ తీరంలో ఉన్న గోపాలరావు పల్లి వద్ద వంతెన నిర్మాణం ప్రారంభమై.. సిరిసిల్ల వైపు అనుపురం గ్రామ పరిధిలో ల్యాండ్ అవుతుంది. ప్రయాణికుల రైళ్లు గంటకు 120 కిలోమీటర్ల వేగంతో వెళ్లినా ఇబ్బంది కాకుండా ఈ వంతెనను నిర్మించనున్నారు.ఈ వంతెన పనులను వెంటనే ప్రారంభించేలా సౌత్ సెంట్రల్ రైల్వే టెండర్లు పిలిచింది. గతంలో ఈ సెక్షన్ మధ్యలో భూ పరిహారం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో డిపాజిట్ చేయలేదు. దీంతో జాప్యం జరిగింది. ఇటీవల ఆ మొత్తం చెల్లించటంతో పనులు జరుగుతున్నాయి. సిరిసిల్ల వైపు లైన్ నిర్మాణం పూర్తయ్యేనాటికి.. వంతెన సిద్ధమయ్యేలా అధికారులు ప్లాన్ చేస్తున్నారు.

# మందు ముట్టుకుంటే షాక్

**నిజామాబాద్ :** మద్యం ప్రియులకు కిక్కు దించే సమాచారం వస్తోంది. మద్యం ధరల పెంపునకు తెలంగాణ ఎక్సైజ్ శాఖ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ధరల పెంపుపై ఎక్సైజ్ శాఖకు త్రిసభ్య కమిటీ ఇప్పటికే నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. ఈ కమిటీ ఇచ్చిన రిపోర్టుపై ఎక్సైజ్ శాఖ అధ్యయనం చేసి.. ధరలను పెంచాలనే నిర్ణయానికొచ్చినట్టు తెలుస్తోంది. మద్యం ప్రియులకు కిక్కు దించే సమాచారం వస్తోంది. మద్యం ధరల పెంపునకు తెలంగాణ ఎక్సైజ్ శాఖ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ధరల పెంపుపై ఎక్సైజ్ శాఖకు త్రిసభ్య కమిటీ ఇప్పటికే నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. ఈ కమిటీ ఇచ్చిన రిపోర్టుపై ఎక్సైజ్ శాఖ అధ్యయనం చేసి.. ధరలను పెంచాలనే నిర్ణయానికొచ్చినట్టు తెలుస్తోంతెలంగాణ సచివాలయంలో ఇటీవల ఎక్సైజ్ అధికారులు సమావేశమై ధరల పెంపు అంశంపై చర్చించారు. దీంతో ఫిబ్రవరి 1 నుంచి మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది.తెలంగాణ సచివాలయంలో ఇటీవల ఎక్సైజ్ అధికారులు సమావేశమై ధరల పెంపు అంశంపై చర్చించారు. దీంతో ఫిబ్రవరి 1 నుంచి మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది. ప్రీమియం బ్రాండ్స్, బీర్లపై 15 శాతం వరకు మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది. నిరుపేదలు ఎక్కువగా కొనుగోలు చేసే చీప్ లిక్కర్ రేట్లను తక్కువ శాతం పెంచాలని ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్ణయించినట్టు తెలుస్తోంది. ప్రీమియం బ్రాండ్స్, బీర్లపై 15 శాతం వరకు మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది. నిరుపేదలు ఎక్కువగా కొనుగోలు చేసే చీప్ లిక్కర్ రేట్లను తక్కువ శాతం పెంచాలని ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్ణయించినట్టు తెలుస్తోంది.

పంచాయతీ ఎన్నికల కంటే ముందే మద్యం ధరలను ప్రభుత్వం పెంచే అవకాశం ఉంది. నాలుగేళ్లుగా రాష్ట్రంలో మద్యం ధరలు పెంచకుండా పాత రేట్లతోనే వ్యాపారాలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో మద్యం తయారీ, సరఫరా చేస్తున్న కంపెనీలు.. లిక్కర్ రేట్లపై చాలా అసంతృప్తిగా ఉన్నట్టు చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో బీర్ల రేట్లు పెంచాలని కంపెనీలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నాయి. ఇటీవల ఓ కంపెనీ బీర్ల సరఫరా ఆపేస్తున్నామని లేఖ రాసింది. దీంతో మద్యం ధరల పెంపు అంశంపై కదలిక వచ్చింది కంపెనీలు లేఖలు రాయడంపై రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. దీంతో అవి దిగిరాక తప్పలేదు. ఇటు మద్యం ధరల పెంపు అంశంపై త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశామని.. ఆ కమిటీ సూచనల మేరకు ధరల పెంపుపై ఓ నిర్ణయం తీసుకుంటామని సీఎం ప్రకటించారు.

## నులి పురుగుల నివారణకు
# అల్బెండజోల్ మాత్రలు

**జయశంకర్ భూపాలపల్లి :** నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా వేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో నేషనల్ డి వార్మింగ్ డే జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటి సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఫిబ్రవరి 10న తీసుకొని వారికి తిరిగి 17 వ తేదీన అల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 69,652 మంది పిల్లలు గుర్తించడం జరిగిందని జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్యాధికారి నుండి మొదలు కొని ఆశా సిబ్బంది వరకు డి వార్మింగ్ డే లో భాగస్వాములు కావాలని ఆదేశించారు. చిన్నారులకు వైద్య సిబ్బంది పర్యవేక్షణ లో మాత్రమే మాత్రలు ఇవ్వాలని పేర్కొన్నారు. పంచాయతీ అధికారులు గ్రామాలలో టామ్ టామ్ వేయించి అల్బెండజోల్ మాత్రల వాడకం గురించి విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందించాలని సూచించారు. గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన పిల్లలకు, వివిధ కారణాల వల్ల ఇంటి వద్ద ఉన్న పిల్లలను గుర్తించి మాత్రలు అందించాలని తెలిపారు. 1 నుండి 3 సంవత్సరాలలోపు పిల్లలకు ట్యాబ్లెట్లును పిండి చేసి అందించాలని, 3 నుండి 19 సంవత్సరాల పిల్లలకు నేరుగా ట్యాబ్లెట్లు అందించాలని తెలిపారు. కడుపులో నులిపురుగుల ఉండటం వల్ల తిన్న ఆహారం వంటబట్టక పిల్లలు రక్త్ హీనతను గురవుతారని మాత్రలు వేసుకోవడం వల్ల నులిపురుగుల చనిపోతాయని, ఆహారం మంచిగా జీర్ణం అయి పిల్లల ఎదుగుదల బావుంటుందని తెలిపారు. అనంతరం మాతా శిశు వైద్య ఆరోగ్య సేవలు, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలపై గర్భిణీలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి గర్భిణీ సగటున రోజుకు తీసుకోవేయాల్సిన ఆహార నియమాలు తెలుపాలని అన్నారు. పిండం వృద్ధికి తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు గర్భిణీలకు తెలియచేయాలని స్పష్టం చేశారు. ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్ల ద్వారా గర్భిణుల, శిశువుల ఆరోగ్యం అలాగే బాలింతలు ఆరోగ్యంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి ఆరోగ్యవంతమైన శిశు జననానికి అవగాహన కల్పించాలని సూచించారు. ఎప్పటి కపుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ మాతా, శిశు మరణాలు జరగకుండా చూడాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం అధికారి డా ప్రమోద్ వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావాళిని
# ఖచ్చితంగా అమలు చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి :** ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ ప్రకటించినందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయుటకు నోడల్ అధికారులను నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం వరంగల్-ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బంధీగా అమలు చేయా లని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమ నిబంధనలు, చట్టాలపై నోడల్ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ నాయకులకు సంబంధించిన ఫొటోలు, ప్రకటనలు, పోస్టర్లు, బ్యానర్లు తొలగించాలని, బస్టాండ్ వంటి ప్రాంతాల్లో ఉన్న హోర్డింగులు, బ్యానర్లు, స్టిక్కర్లు తొలగించాలని ఆదేశించారు. ప్రజలను ప్రభావితం చేసేలా గోడలపై ఉన్న రాతలను చెరిపి వేయాలని, దేశ, రాష్ట్ర, స్థానిక రాజకీయ నాయకులకు సంబంధించిన విగ్రహాలను కవర్ చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు నివేదికలు అందచేయాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరిగితే ఎన్నికల సంగం మార్గదర్శకాల. మేరకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# ఐర్లాండ్‌లో విషాదం..
### - ఇద్దరు ఏపీ విద్యార్థులు మృతి, - మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

ఐర్లాండ్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు తెలుగు విద్యార్థులు మృతిచెందారు. ఈ ఘటనలో మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. చనిపోయిన వారిని ఏలూరు జిల్లా జగ్గయ్యపేటకు చెందిన చిట్టూరి భార్గవ్ (24), పల్నాడు జిల్లా రొంపిచర్ల పడమటి పాలేనికి చెందిన చెరుకూరి సురేష్ (25)లుగా గుర్తించారు.క్రమంలో చిట్టూరి భార్గవ్, చెరుకూరి సురేష్‌లు మరో ఇద్దరితో కలిసి కారులో ట్రిప్‌కు వెళ్తుండగా రాతో అనే ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరిగింది. భారీగా మంచు కురవడంతో కారు చెట్టును ఢీకొట్టడంతో పక్కనే ఉన్న లోయలో పడిపోయారు. ఈ ఘటనలో భార్గవ్, సురేష్‌లు స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోగా.. మిగిలిన ఇద్దరికి తీవ్ర గాయాలుకావడంతో ఆస్పత్రికి తరలించారు భారీగా మంచు కురవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని చెబుతున్నారు.ఐర్లాండ్ నుంచి భార్గవ్ భౌతికకాయాన్ని తెప్పించాలని కోరగా.. నెట్టెం రఘురాం వెంటనే స్పందించి మంత్రి నారా లోకేష్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ మేరకు వెంటనే స్పందించి ఐర్లాండ్‌లో భారత రాయబారులతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఐర్లాండ్‌లో పూర్తి చేయాల్సిన లాంఛనాలు త్వరగా పూర్తిచేసి భౌతికకాయాన్ని వీలైనంత త్వరగా తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇద్దరు విద్యార్థుల మరణంతో తల్లిదండ్రులు, బంధువులు తీవ్ర విషాదంలో ఉన్నారు.

## జిల్లాలో ఆపరేషన్ స్మైల్ -చీఎవ విడుతలో 40 మనీది బాలకార్మికులకు విముక్తి
### - జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ -చీఎ విడుతలో జిల్లా వ్యాప్తంగా 40 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ శనివారం ఒక ప్రకటనను విడుదల చేశారు.ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం జిల్లాలో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ఇందులో భాగంగా జనవరి 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ స్మైల్ -చీఎ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది.ఇందులో 40 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు.ఇందులో 33 మంది మగ పిల్లలు,ఏడుగురు బాలికలు ఉన్నారని తెలిపారు.ఈ 40 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 27 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు.ఆపరేషన్ స్మైల్ -చీఎ లో భాగంగా బాల కార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

## జనవరి 2025 ఉత్పత్తిని ప్రకటించిన ఆర్ఎఫ్ సిఎల్ సీజీమ్ ఉదయ్ రాజహంస



**గోదావరిఖని** రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారంలో జనవరి - 2025 ఉత్పత్తులను యాజమాన్యం ప్రకటించింది. దేశంలో ఎరువుల కొరతను తీర్చేందుకు కేంద్ర ,రాష్ట్ర భాగస్వామ్యంతో రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారాన్ని ప్రారంభించారు.. 2021 మార్చ్ 22న కర్మాగారంలో పూర్తిస్థాయిలో ఉత్పత్తులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం ప్లాంట్లో ఉత్పత్తి అయిన నీమ్ కోటెడ్ యూరియా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర,తమిళనాడు, ఛత్తీస్‌గఢ్,మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నాము. జనవరి 2025 లో కర్మాగారం 110604.33 మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేసాము. ఇందులో తెలంగాణకు 54555.30 మెట్రిక్ టన్నులు, ఆంధ్ర ప్రదేశ్ కు 30377.25 మెట్రిక్ టన్నులు, కర్ణాటక కు 8734.68 మెట్రిక్ టన్నులు, మహారాష్ట్ర కు 2623.59 మెట్రిక్ టన్నులు, ఛత్తీస్‌గఢ్ కు 5643.72 మెట్రిక్ టన్నులు, తమిళనాడు కు 8669.79 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసాము. ఈ సందర్భంగా, సంస్థ పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యాన్ని మరియు 110604.33 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించటంలో కీలకపాత్ర పోషించిన కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు ఆర్ ఎఫ్ సి ఎల్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి అభినందనలు తెలిపారు. అలాగే సంస్థకు మద్దతుగా ఉన్న రాష్ట్ర, జిల్లా యంత్రాంగానికి, కేంద్ర ఎరువులు, రసాయనాలు మంత్రిత్వ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కారు బీభత్సం..బాలుడు మృతి



**మేడ్చల్** మేడ్చల్ జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి కారు బీభత్సం సృష్టించింది. రోడ్డు పక్కన ఉన్న గుడిసెలోకి కారు దూసుకెళ్లింది. ఘటనలో కారు నాలుగు సంవత్సరాల బాలుడు మృతి చెందాడు. మద్యం మత్తులో ఒక మైనర్ కారు నడిపినట్లు సమాచారం. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది...

# రోడ్డు ప్రమాదంలో డాక్టర్ మృతి



**రంగారెడ్డి** గండిపేట్ మండల్ నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధి లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శుక్రవారం రాత్రి కారు ఓవర్ స్పీడింగ్ తోనడపడంతో ఓ వైద్యుడు మృతి చెందగా మరో వైద్యురాలికి తీవ్ర గాయాలు అయ్యాయి, ఆమె పరిస్థితి విషమంగా వుంది. ఖానాపూర్ వద్ద ఢి వైడర్ ను ఢీ కొట్టిన కారు. కారు లో ప్రయాణిస్తున్న జస్వంత్ అనే వైద్యుడు అక్కడికకక్కడే మృతి చెందాడు. వైద్యురాలు భూమికకు తీవ్ర గాయాలయ్యాయి. జన్వాడ లోని ఓ ఫంక్షన్ కు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. ఇద్దరు కామినేని ఆసుపత్రిలో హౌస్ సర్జన్స్ గా పని చేస్తున్నారు.

# నందనవనంలో అంధకారం తప్పదా,
# రోజు రోజుకీ బిగిస్తున్న ఉచ్చు

- వీర్ హాస్పిటల్ లో,ఏఆర్ రెహమాన్ బాణీ తప్పిందా.?
- కార్పొరేట్ హాస్పిటల్స్, నిన్ను వదల భోమ్మాళీ అంటుంది ఎవరు.?
- మొదటి నుంచి ఆరోపణలే, వెనక నుంచి సపోర్ట్ ఎవరు.?
- కట్టుకున్నవాడు కాటికి పోయాడు,
  కథ కంచికి చేరే దాకా వదలను బాధిత మహిళ
- పేదదాణ్ణి అంటూ పెదవి విరుస్తున్న వారికి గుణపాటం చేప్తా
- నా ప్రాణం పోయే వరకు పోరాటం ఆపను.?
  న్యాయం జరిగే వరకూ నిలదీత తప్పదు
- బాధితులకు టిఎంఆర్పీఎస్ అండ,ప్రజా సంఘాల మద్దతు






**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరంలో లెక్కకు మించిన కార్పొరేట్ హాస్పిటల్స్ దర్శనం ఇస్తాయి.జిల్లా వైద్య అధికారుల అనుమతితో కొన్ని అయితే మరి కొన్ని అధికారుల కళ్ళు గప్పి పేదలను దోచే కరుదు గట్టిన నరరూప రాక్షసులు లెక్క లేరు..?ఓ విధంగా చెప్పాలంటే జిల్లా యంత్రాంగం వైఫల్యం కారణంగానే ఇలాంటి దొంగలు నిరుపేదల ప్రాణాలను సైతం లెక్క చేయకుండా జోరుగా అనుమతిలు లేని ఆసుపత్రిలు నిర్వహిస్తున్నారు. చిన్న చిన్న కాలనీలను ఆసరాగా చేసుకుని స్థానికంగా పట్టున్న నాయకున్ని లోబరుచుకొని , మీడియా అంటే అవగాహన లేని వాళ్ల సహయ సహకారంతో హాస్పిటల్ ని నడుపుతారు మేధావులు.అదిగాక వారి గోప్ప తనం ఏమిటంటే బయటకు మాత్రం కార్పొరేట్ హంగులు జోడించి, లోపల మాత్రం ఎలాంటి "డీగ్రీలు"లేని వారితో వైద్య సేవలు అందిస్తున్నారు.మరోకొత్త విషయం ఏమిటంటే "బీఫార్మా లేక ఎన్ ఫార్మా విద్యార్థులు,హెూమియో వైద్యులు, అదిగాక పోతే"ఆన్ లైన్ ద్వారా వివరాలు తెలుసుకుంటూ రోగికి వైద్యం అందజేసే మహానుభావులు ఇలాంటి హాస్పిటల్లో దర్శనం ఇస్తుంటారు. ఉదహరణకు గతకొన్ని రోజుల క్రితం సికింద్రాబాద్ బోయిన్ పల్లిలో "వీర్ హాస్పిటల్"భాగోతం అందరికి తెలిసిందే! కడుపు నొప్పితో హాస్పిటల్ కి వెళ్తే. (ఇండియన్ మెడికల్ కౌన్సెలింగ్) మెడికల్ డిగ్రీ లేని వారు "వీర్ హాస్పిటల్ లో మధుసూదన్ గౌడ్ రోగికి వైద్యం చేయడంతో చనిపోయారు. విషయం బయటకు పొక్కడంతో ఆస్పత్రి వర్గాలు భయాందోళనకు గురయ్యారు. స్థానికులు పెద్ద ఎత్తున హాస్పిటల్ వద్దకు చేరుకొని సంబంధించిన వ్యక్తులను నిలదీసిన సమాధానం లేకపోయేసరికి బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. కానీ అభం శుభం తెలియని మధుసూదన్ గౌడ్ ప్రాణం గాల్లో కలిసిపోయింది. ఆ కుటుంబం అంధకారంలోకి వెళ్లిపోయింది.దీనికంతటికి కారణం"వీఆర్ ఆసుపత్రి యాజమాన్యం.ఇలా జంటనగరాల్లో ఏదో ఒక చోట కార్పొరేట్ హాస్పిటల్స్ పేరుతో అమాయకులను కాటికి పంపుతున్న, జిల్లా యంత్రాంగానికి, ప్రభుత్వానికి చీమ కుట్టనట్లు వ్యవహరించడం ప్రజలు భావోద్వేగానికి గురౌతున్నారు. గొప్పలు చెప్పుకునే పాలకులు హైదరాబాద్ బ్రాండ్ అంబాసిడర్ అంటూ పలు వేదికలపై మైక్ పగిలేట్టు ప్రసంగాలు ఉదరకొడుతారు.కానీ వాస్తవాలు తెలుసుకోని నాయకులు ఉన్నంతకాలం పరిస్థితులు మారవు.కానీహైదరాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పోన్నం ప్రభాకర్ విషయం తెలియగానే జిల్లా వైద్య అధికారులను వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.మంత్రి ఆదేశాలు వచ్చి వారం గడుస్తున్న ఇప్పటివరకు ఎలాంటి నివేదిక జిల్లా యంత్రాంగం నుంచి రాకపోవడం వల్ల పలు అనుమానాలకు దారి తీస్తుంది.ఈ నేపథ్యంలో "వీఆర్" ఆసుపత్రిలో మృతి చెందిన మధుసూదన్ గౌడ్ మృతికి ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని ఆయన కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.తన భర్త మరణించి వారం రోజులు గడుస్తున్న నేపథ్యంలో తమకు ప్రభుత్వం,పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కడుపునొప్పి సమస్యతో ఆసుపత్రిలో చేరిన తన భర్తకు వైద్యులు సరైన వైద్యం అందించకపోవడం మూలంగానే ఆయన మృత్యువాత పడినట్లు మధుసూదన్ గౌడ్ భార్య మాధురి ఆరోపించారు.తన భర్తను ఆసుపత్రిలో చేర్చిన రాత్రి నుండి చూడనివ్వకుండా వైద్యులు తనను నిలువరించారని ఆమె పేర్కొన్నారు.ఆసుపత్రి వైద్యుల చికిత్స విషయంలో అనుమానం వచ్చి వేరే ఆసుపత్రిలో చేర్పిస్తామని చెప్పినప్పటికీ చికిత్స ఇస్తున్నట్లు నమ్మ బలికినట్లు తెలిపారు. ఇదంతా "ఠాగూర్"సినిమాని తలదన్నే రీతిలో వీఆర్ ఆసుపత్రి వ్యవహరించిందన్నారు.తమ కుటుంబానికి ఆధారమైన తన భర్త మరణం తీవ్రంగా కలచివేసిందని మాధురి వాపోయారు.నాకుటుంబ పోషణ భారమైందని, కూతురు విద్యతోపాటు ఆమె వివాహం చేయాల్సి ఉందని ఖర్చులు కూడా భారమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.తన కూతురుకు తనకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని,ఇలాంటి ఆసుపత్రిల పై ప్రభుత్వం, వైద్యరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బాధితులకు అండగా నిలిచిన తెలంగాణ టిఎంఆర్పిఎస్ నాయకులు:ఇటీవల"విఆర్ హాస్పిటల్"లో మృతి చెందిన మధుసూదన్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ టిఎంఆర్పిఎస్ నాయకులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి అండగా నిలిచారు.బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ తాము వారి పక్షాన పోరాడుతామని అన్నారు. వైద్యుల నిర్లక్ష్యమే మధుసూదన్ గౌడ్ మృతికి కారణమని,హెూమియోపతి వైద్యుడితో వైద్యం చేయించడం ఎంతవరకు సమంజసమని టిఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ సినియర్ నాయకుడు ఇటుక గోపి ప్రశ్నించారు.ఇదే అంశంపై మేడ్చల్ వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలిసి ఫిర్యాదు చేశారు.ఇలాంటి ఆసుపత్రుల పై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజల ప్రాణాలు రక్షించాల్సిన బాధ్యత వైద్యారోగ్య శాఖ అధికారులతో పాటు ప్రభుత్వంపై ఉందని గోపి గుర్తు చేశారు.అదిగాక సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న కార్పొరేట్ హాస్పిటల్స్ ని హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు నెలలో ఒకసారి అయినా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని,లేని పక్షంలో వారానికి,నెలకో ఓ పేదవాడి ప్రాణం గాల్లో కలిసిపోతుందని దీనికి బాధ్యులు కంటోన్మెంట్ అధికారులే అవుతారని ఆయన తెలిపారు.ఒకవేళ బోర్డు అధికారులు హాస్పిటల్స్ పరివేక్షించకపోతే "ఎస్ ఈ ఎం ఓ" సినియర్ ఎక్సూట్యూవ్ మెడికల్ ఆఫీసర్ కి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# వేసవిలో విద్యుత్ సమస్యలు రాకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్

**కాప్రా (ప్రశ్న న్యూస్)** వినియోగదారులకు మెరుగైన కేవలం అందించడంతోపాటు విద్యుత్తు అంతరాయం కలగకుండా ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేసి తక్షణం అమలు జరుపుతున్నామని సైనిక్పురి విద్యుత్ ఏ డి ఈ రామ్మూర్తి పేర్కొన్నారు.. రాబోయే వేసవిలో వచ్చే విద్యుత్ సమస్యలను దృష్టిలో పెట్టుకొని వాటిని అధిగమించి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి గాను సమ్మర్ యాక్షన్ ప్లాన్ కార్యాచరణకు శ్రీకారం చుట్టిన క్రమంలో అట్టి కార్యాచరణను విజయవంతం చేసేందుకు గాను రాధిక చౌరస్తాలో గల ఏ డి ఈ కార్యాలయంలో కా ఏడిఈ రామ్మూర్తి అధ్యక్షతన కుషాయిగూడ, యాప్రాల్ ,సైనిక్పురి ఏఈలతో సబ్ స్టేషన్ల ఏ ఈలతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్లో అమలు జరుపనున్న కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఏ డి ఈ రామ్మూర్తి మాట్లాడుతూ వేసవిలో సహజంగా విద్యుత్ వినియోగం పెరుగుతున్న కారణంగా పెరగనున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని అధిగమించడానికి గాను ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా కొత్త డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయనున్నట్లు, ట్రాన్స్ఫార్మర్ల కెపాసిటీ సైతం పెంచనున్నట్లు, కొత్త విద్యుత్ లైన్లను నిర్మించనున్నట్లు గతంలో ఉన్న విద్యుత్ లైన్లను సైతం మరమ్మతు చేయనున్నట్లు కొత్తగా ఏబి స్విచ్ లను అమర్చనున్నట్లు ఆయన తెలిపారు ఎప్పటికప్పుడు ఫీల్డ్ స్టాఫ్ తో సమస్యలను పరిష్కరించి వినియోగదారులకు నాణ్యమైన అంతరాయం లేని విద్యుత్తు సరఫరా చేయడానికి పకడ్బందీ వ్యూహాన్ని అమలు జరుపనున్నామన్నారు .ఈ క్రమంలో గత కొంతకాలంగా విద్యుత్ సమస్యలను అధిగమించడానికి ట్రీ కట్టింగ్ కార్యక్రమాలను పూర్తి చేయగలిగామన్నారు. సమస్యలను అధిగమించే క్రమంలో మొత్తంగా ఏడు కోట్ల 85 లక్షల రూపాయల వ్యయంతో ఈ కార్యక్రమాన్ని చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ సమస్యల నివారణకు చేపట్టవలసిన వివిధ రకాల పనులకు అంచనాలను సైతం రూపొందించామన్నారు. అట్టి అంచనాలను నిర్మించడానికి నిధులు సైతం మంజూరు కావడం జరిగిందని ఆయన తెలిపారు. విద్యుత్ సమస్య ఉంటే కుషాయిగూడ పరిధిలోని వినియోగదారులు 9490153550. యాప్రాల్ ప్రాంతంలోని వారు 949015355, సైనిక్పురి ప్రాంతంలోని వారు



949015354 నెంబర్లకు ఫిర్యాదు చేసి తమ సమస్యలను తెలపాలన్నారు. గతంలో కంటే భిన్నంగా విద్యుత్తు సమస్యలను మెరుగుపరిచే క్రమంలో కృషి చేస్తున్నామని ఏడిఈ రామ్మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ఏఈ రామకృష్ణ, సైనిక్పురి ఏఈ సత్యనారాయణ, యాప్రాల్ వేయి లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ 'టాలెంట్ అవార్డ్స్ 2025'





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సౌమిత్ మీడియా, వంశీ టీవీ, మోర్ద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్ 'టాలెంట్ అవార్డ్స్ 2025' ఫిబ్రవరి 9న నిర్వహించనున్నారు. ఈ వేడుక పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, నాంపల్లిలో మధ్యాహ్నం 1 గంటకు ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు.శనివారం, తార్నాకలోని సౌమిత్ మీడియా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో వంశీ టీవీ %ు% సౌమిత్ మీడియా చైర్మన్ డా. వంశీ కృష్ణ, మోర్ద్ ఫౌండేషన్ చైర్మన్ డా. అందేకర్ శ్రీనివాస్ ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రకటించారు. సినీ రంగంలో ప్రతిభావంతులైన కళాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఈ ఉత్సవ ప్రధాన లక్ష్యమని వారు వివరించారు.

## 150 ఎంట్రీలు - అత్యుత్తమ చిత్రాలకు అవార్డులు

ఈ ఫిల్మ్ ఫెస్టివల్ కు షార్ట్ ఫిల్మ్స్, డాక్యుమెంటరీ, ఫ్యూచర్ ఫిలిమ్స్, మ్యూజిక్ కేటగిరీల్లో 150కి పైగా ఎంట్రీలు అందాయని నిర్వాహకులు తెలిపారు. జ్యూరీ కమిటీ ఈ చిత్రాలను పరిశీలించి, సామాజిక స్పృహ కలిగిన సందేశాత్మక చిత్రాలకు అవార్డులు ప్రకటించనుందని వారు తెలిపారు. ఫిబ్రవరి 9న, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో అంతర్జాతీయ ప్రతిభా పురస్కారాల కార్యక్రమం జరుగనుంది. ఈ ఫిల్మ్ ఫెస్టివల్కి తెలంగాణ ఫిలిం ఛాంబర్ చైర్మన్ ప్రాతాని రామకృష్ణ గౌడ్, ప్రొడ్యూసర్ తుమ్మలపల్లి రామసత్యనారాయణ, ప్రముఖ నటులు టార్జాన్, చిట్టి బాబు, డా. మూసాలిఖాన్, సీనియర్ రాజకీయవేత్త వేణుగోపాల చారి, టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, టిజి 24 సిఈఓ యాసిఫ్ పాష తదితరులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో సౌమిత్ మీడియా %ు% వంశీ టీవీ చైర్మన్ డా. వంశీ కృష్ణ, మోర్ద్ ఫౌండేషన్ చైర్మన్ డా. అందేకర్ శ్రీనివాస్, ప్రముఖ మోడల్ మీను సింగ్, మిసెస్ తెలంగాణ ప్రియాంక, ఫెస్టివల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫనింద్ర, విజయ్ చిత్ర ఎడిటర్ గుర్రపు విజయ్ కుమార్, టిజి 24 సిఈఓ యాసిఫ్ పాషా, వైబ్ మీడియా గ్రూప్ అధినేత శ్రీధర్ యాలాల, సీనియర్ జర్నలిస్ట్ గౌటి రామకృష్ణ తదితరులు పాల్గొననున్నారు.ఈ అంతర్జాతీయ చిత్రోత్సవం ద్వారా కొత్త టాలెంట్ను ప్రోత్సహించి, చిత్ర పరిశ్రమలో మరింత ఉత్తేజాన్ని తీసుకురావడం లక్ష్యంగా ఉందని నిర్వాహకులు తెలిపారు.

# సామాన్యుల పాలిట కల్పతరువు కేంద్ర బడ్జెట్

**హైదరాబాద్** కేంద్ర బడ్జెటు సామాన్యుల కలలను సాకారం చేసే అద్భుత బడ్జెట్ . పేదలు, యువత, రైతులు, మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన బడ్జెట్ అని బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు.

ఇది విజనరీ బడ్జెట్ ... దేశాన్ని ప్రగతి పథంలో పరుగులు పెట్టించే బడ్జెట్ ... ప్రపంచ దేశాల్లో భారత్ ను అగ్రగామిగా నిలబెట్టే బడ్జెట్ ... గ్రామీణ భారతాన్ని ప్రత్యేకించి వ్యవసాయ రంగాన్ని ఆర్థికంగా మరింత పరిపుష్టం చేసే బడ్జెట్ ... సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు ద్వారా నిరుద్యోగ సమస్యను తగ్గించడం, మహిళా సాధికారతను సాధించడం లక్ష్యాలుగా రూపొందిన బడ్జెటు ఇది ... ఇటు సంక్షేమానికి, అటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ కేంద్రం సమతుల బడ్జెటును రూపొందించింది. ఇంత ఉత్తమమైన, ఆదర్శ బడ్జెటును దేశ అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరు స్వాగతించాలి ... ఈ బడ్జెటు బాగా లేదనే వారు, ఇందులో లోపాలను వెతికే వారంతా దేశాభివృద్ధికి వ్యతిరేకులే అని అన్నారు.

# ఇది ప్రజా రంజక బడ్జెట్ : ఎంపి డికే ఆరుణ

**న్యూఢిల్లీ** కేంద్ర వార్షిక బడ్జెట్ 2025 పై మహబూబ్ నగర్ ఎంపీ డీకే. అరుణ హర్షం ప్రకటించారు. ఇది ముమ్మాటికీ ప్రజామోద బడ్జెట్. సామాన్య, పేద మధ్య తరగతి ప్రజలకు వ్యవసాయ రంగానికి పెద్దపిట వేశారు. ఇన్కమ్ టాక్స్ లో రూ.12 లక్షల వరకు మినహాయింపు ఇవ్వడం మంచి పరిణామం. పారిశ్రామిక, ఉత్పాదక రంగాలకు ప్రోత్సాహకాలు ఇచ్చారు. మరి ముఖ్యంగా ఎవరూ ఉహించనట్లుగా.. ఇన్కమ్ టాక్స్ 12 లక్షలు వరకు తగ్గించడం శుభపరిణామం. ఇది అన్నివర్గాలకు లబ్ది చేకూరే బడ్జెటని ప్రశంసించారు.

# మహాకుంభమేళాలో తప్పిపోయిన
# జగిత్యాలకు చెందిన నలుగురు మహిళలు

**- క్షేమంగా ఇంటికి చేరిక. - ఊపిరి పీల్చుకున్న కుటుంబ సభ్యులు**

పుణ్య స్నానాల కోసం మహా కుంభమేళాకు వెళ్ళిన జగిత్యాల నిర్మల్ జిల్లాలకు చెందిన నలుగురు మహిళలు తప్పిపోయి క్షేమంగా ఇంటికి చేరడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. జగిత్యాలకు విద్యానగర్ కు చెందిన నర్సవ్వ, కొత్తవాడకు చెందిన రాజవ్వ, నిర్మల్ కు చెందిన మరో ఇద్దరు వారి బంధువులు నాలుగు రోజుల క్రితం మహా కుంభమేళాకు వెళ్లారు. భక్తజనసంద్రంగా మారిన మహాకుంభమేళలో నలుగురు మహిళలు తప్పిపోయారు. వెంట వచ్చిన వారు ఆచూకీ లేకపోవడంతో కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. దీంతో కుటుంబ సభ్యులు గత 24 గంటలుగా ఆవేదనతో ఆందోళన చెందారు. ఆచూకీ కోసం ఆరా తీశారు. చివరకు తప్పిపోయిన నలుగురు మహిళలు పోలీసుల సహకారం నెల్లూరుకు చెందిన తెలుగు వాడి ఆర్థిక సహాయంతో నలుగురు మహిళలు ట్రైన్ లో వరంగల్ కు చేరుకొని అక్కడి నుంచి స్వస్థలానికి చేరారు. భక్తుల రద్దీతో ట్రాఫిక్ జామ్ కావడంతో తప్పిపోయామని, భాష రాక తెలిసినవారు లేక ఓ ప్రయాణికుడు చెప్పిన సమాచారంతో రైల్వే స్టేషన్ కి వెళ్లి ట్రైన్ ఎక్కి గమ్యానికి చేరామని తెలిపారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

**రాచకొండ** హయత్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని కుంట్లూర్ గ్రామం సమిపంలో బైక్ పై వెళ్తున్న వ్యక్తిని హయత్ నగర్ డిపో 2 కి చెందిన ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. మృతుడు కూలి పని చేసుకుని ఇంటికి వెళ్తున్న తరుణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బైక్ పై వెళ్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. చనిపోయిన వ్యక్తి బంధువులకు కూడా ఎలాంటి సమాచారం ఇవ్వలేదంటూ బంధువులు ఆవేదన వ్యక్తం చేసారు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ముందు నిరసనకు దిగారు. ఆర్టీసీ డ్రైవర్ని అదుపులోకి ఎందుకు తీసుకోలేదని బాధ్యత బంధువులు నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్లు
# ప్రారంభించిన శాసనసభాపతి

**వికారాబాద్** వికారాబాద్ మండలం నారాయన్ పూర్ లో రూ. 2.43 కోట్లతో నూతన 33/11కేవి సబ్ స్టేషన్, వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో రూ. 3.13 కోట్ల అంచనా విలువతో నూతన 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి అనంతరం రూ. 3.52 కోట్లతో వికారాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మించిన టీజీఎస్పిడిసిఎల్ సంస్థ ఎస్ఈ కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఆర్డీవో వాసు చంద్ర, ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు పదో తరగతి కీలకం

**- ప్రతి ఒక్క విద్యార్థి 10వ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి**
**- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**పత్తికొండ** విద్యార్థులకు పదో తరగతి కీలకమని, ప్రతి ఒక్క విద్యార్థి 10వ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా 10 వ తరగతి విద్యార్థులకు సూచించారు.శనివారం పత్తికొండ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాలల ను ఎమ్మెల్సీ బీటీ నాయుడు,పత్తికొండ ఎంఎల్ఏ కెఈ శ్యామ్ బాబు తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ పదవ తరగతి వవిద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ తెలిపారు.. సైన్స్, గణితం సబ్జెక్ట్ లలో సిలబస్ ఎంతవరకు పూర్తి చేశారని కలెక్టర్ అక్కడే ఉన్న సైన్స్, గణితం టీచర్లను అడిగి తెలుసుకున్నారు ... వర్చువల్ క్లాస్ లు ఏ విధంగా

జరుగుతున్నాయి, సబ్జెక్ట్ అర్థం అవుతుందా అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు... ఉపాధ్యాయులు చెప్పే సబ్జెక్ట్ లలో ఏమైనా అర్థం అవ్వకపోయినా, లేదంటే క్లాసులు మిస్సయినా క్లాస్ రూమ్ లో ఉన్న ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ లలో, యూ ట్యూబ్ లో చూసి సబ్జెక్ట్ ను అర్థం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు...కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం వంట గదిలో గ్యాస్ వినియోగించడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. బియ్యాన్ని పరిశీలించారు.. వంటగది, టాయిలెట్స్ మెయింటెనెన్స్ ను చూసి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు... అదే విధంగా మంజూరైన కస్తూర్బా జూనియర్ కళాశాల కోసం స్థలాన్ని పరిశీలించాలని కలెక్టర్ పత్తికొండ ఆర్డీఓను ఆదేశించారు.పత్తికొండ ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఎవరైతే 90 శాతం మార్కులు సాధిస్తారో వారికి ఉచితంగా ల్యాప్ టాప్ లు అందచేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు సంసిద్దులు కావాలి డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాల విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు త్వరలో జరగనున్నాయని, పూర్తి స్థాయిలో ప్రిపేర్ కావాలని సూచించారు.. విద్యార్థులు అందరూ బాగా కష్టపడి చదివి ఫస్ట్ క్లాస్ లో పాస్ కావాలన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న వారిని స్ఫూర్తిగా తీసుకొని, మీరు కూడా అదే విధంగా జీవితంలో పైకి రావాలని కలెక్టర్ ఆకాంక్షించారుడా.బి.ఆర్.అంబేద్కర్ కళాశాలలో ఎక్కువ ఓపెన్ స్పేస్ ఉందని, ఆ స్థలాన్ని మల్టీపర్పస్ గా వినియోగించుకోవడంతో పాటు బాస్కెట్ బాల్ కోర్టు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ కళాశాల ప్రిన్సిపల్ ను ఆదేశించారు..అనంతరం కళాశాల వంట గదిని పరిశీలించి, విద్యార్థుల కోసం వండిన వంటకాలను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థినులకు భోజనం అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారుపత్తికొండ శాసనసభ్యులు కెఈ.శ్యామ్ బాబు మాట్లాడుతూ త్వరలోనే ఇంటర్ పరీక్షలు రానున్నాయని ప్రతి ఒక్కరూ కష్టపడి చదవాలన్నారు. అదే విధంగా క్రీడల పట్ల కూడా యువత ఆసక్తి పెంచుకొని వాలీబాల్, చెస్, కోకో క్రీడలు ఆడడం వల్లా మానసికంగా, శారీరకంగా ఉత్సాహంగా ఉంటారన్నారుజిల్లా కలెక్టర్వెంఅసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ప్రిన్సిపల్ షబానా, గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సుబ్బలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య భక్తులకు

# స్వామి అమ్మవార్ల దర్శనానికి పెద్దపీట




**శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్)** మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా సమన్వయంతో నిర్వహించండి జిల్లా ఇన్చార్జి మంత్రి, రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఘనంగా మహా శివరాత్రి ఏర్పాట్లకు మంత్రుల బృందం సమీక్ష సమావేశం. మహోత్సవాల నిర్వహణ ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మికత, సమైక్యత పెంపొందించడం సిఎం లక్ష్యం క్యూ లైన్లలో భక్తులకు వాటర్ బాటిల్, ఉచిత లడ్డూ ప్రసాదం అందిస్తాం. మహిళలు, పిల్లలకు క్యూ లైన్లో పాలు, బిస్కెట్లు అందించనున్నాం.27వ తేదీన శ్రీకాళహస్తి స్థానికులకు టికెట్ ధర లేకుండా ఉచిత దర్శనానికి అవకాశం కల్పిస్తున్నాం దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామ నారాయణ రెడ్డి.రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పలు బ్రహ్మోత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా, వైభవంగా నిర్వహించుటకు ఆదేశాలు ఇచ్చారని తద్వారా ప్రభుత్వం లక్ష్యం ప్రజలలో ఆధ్యాత్మికతను, సఖ్యతను పెంపొందుతుందని తెలుపుతూ అందరినీ సమన్వయం చేసుకుని శ్రీకాళహస్తీశ్వర స్వామి, జ్ఞాన ప్రసూనాంబ దేవి అమ్మవారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని తిరుపతి జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు ఆం.ప్ర రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ మరియు ఆం.ప్ర రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. శ్రీకాళహస్తి మునిసిపల్ కమిషనర్ కార్యాలయం సమావేశ మందిరం నందు రానున్న మహాశివరాత్రి 2025 ఏర్పాట్లపై కమిషనర్ దేవాదాయ శాఖ రామచంద్ర, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, ఎస్పీ హర్ష వర్ధన్ రాజు, ఎంఎల్ఏ బొజ్జల సుధీర్ రెడ్డి పలు శాఖల అధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు మంత్రుల బృందం దిశా నిర్దేశం చేశారు.జిల్లా ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో ఆలయాలలో భక్తుల రద్దీ విపరీతంగా ఉంటోందని, ముఖ్యమంత్రి పాలన బాగా ఉందని తెలిపారు. సామాన్య భక్తులకు మంచి దర్శనం కలిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. శివరాత్రికి వారం ముందు, వారం తర్వాత కూడా భక్తుల రద్దీ ఉంటుందని తదనుగుణంగా ఏర్పాట్లు ఉండాలని సూచించారు. అధికంగా భక్తులు రానున్న నేపథ్యంలో ప్రణాళికలు పక్కాగా ఉండాలని, బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ముఖ్యమంత్రి అత్యంత జాగ్రత్త గా చేపట్టాలని ఆదేశించి ఉన్నారని తెలుపుతూ రెవెన్యూ,పోలీస్, దేవాదాయ శాఖలు సమన్వయంతో పని చేయాల్సి ఉంటుందని, వీఐపీ ల దర్శనాలకు టైం స్లాట్ ఏర్పాటుకు సమీక్షించాలని,ఎంఎల్ఏ సూచనలు ఆహ్వానించదగినవని అన్నారు. భక్తులతో సిబ్బంది, ఆలయ అధికారులు దురుసుగా ప్రవర్తించరాదని సూచించారు. బైపాస్ రోడ్ కు సంబంధించి పెండింగ్ భూసేకరణ సత్వరమే చేపట్టాలని కలెక్టర్ కు, ఆర్డీవో కు సూచించారు. ఫెస్టివల్ పొలిటికల్ కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఏ కి సూచించారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి మాట్లాడుతూ రానున్న మహాశివరాత్రి మహా పర్వాన్ని వైభవంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారని, రాష్ట్రంలో ఎక్కడైనా మహోత్సవాలను నిర్వహించినప్పుడు ఆధ్యాత్మికత, ప్రజలలో సఖ్యత పెంపొందించేలా వైభవంగా నిర్వహించాలని సిఎం ఉద్దేశం అని అన్నారు. ఇలాంటి ఉత్సవాలు జరిగినప్పుడు రెవెన్యూ, ఎండోమెంట్, హోమ్ శాఖ మంత్రులు సమన్వయ సమావేశాలు నిర్వహించి దిగ్విజయంగా జరిగేలా చూడాలని ఆదేశించి ఉన్నారని తెలిపారు. ప్రతి భక్తునికి మహాదేవుని అమ్మవారి అనుగ్రహం అందేలా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, హోల్డింగ్ ఏరియా, పార్కింగ్ ప్రాంతాలు సక్రమంగా గుర్తించి పార్కింగ్ ప్రాంతం నుండి ఉచితంగా మినీ వాహనాల ఏర్పాట్లు, దేవాలయం వద్దకు భక్తులను చేర్చేలా ఉండాలని సూచించారు. బైపాస్ రోడ్డుకు సంబంధించి పెండింగ్ భూ సేకరణ అంశం పరిష్కార దిశగా దేవాదాయ శాఖ నుండి నిధులు మంజూరు చేస్తామని, అలాగే ఆలయ అభివృద్ధిలో భాగంగా దేవాలయ ప్రాంగణానికి అనుకొని ఉన్న భవనానికి నష్ట పరిహారం చెల్లించడానికి దేవాదాయ శాఖ నిధులు కేటాయిస్తామని, సంబంధిత విస్తరణ పనులను చేపట్టాలని కలెక్టర్ కి సూచించారు. 13 రోజుల మహాశివరాత్రి కార్యక్రమాలలో క్యూ లైన్ నందు భక్తులకు లడ్డు ప్రసాదం ఉచితంగా అందరికీ అందిస్తామని, భక్తులకు వాటర్ బాటిల్ ప్రతి ఒక్కరికి అందిస్తామని, గతంలో ఎన్నడూ లేనివిధంగా భక్తుల సంతృప్త స్థాయి మేరకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. పసిపిల్లలు కలిగిన వారికి క్యూలైన్లో ఉన్న మహిళలకు పాలు బిస్కెట్లు అందిస్తామని తెలిపారు. మహాశివరాత్రి పర్వదిన సమయాలలో 24, 25, 26 మూడు రోజులలో జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని దర్శించుకున్న ప్రతి ఒక్క భక్తురాలికి రవిక,పసుపు కుంకుమ, గాజులు అందిస్తామని మంత్రి తెలిపారు. డ్రోన్లు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని, కంట్రోల్ రూమ్ ఏర్పాటు ద్వారా పర్యవేక్షిస్థామని తెలిపారు. సుమారు 400 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రద్దీలో పసిపిల్లలు తప్పిపోయే అవకాశం ఉన్నందున 14 సంవత్సరాల లోపు పిల్లలకు జిపిఎస్ ఆధారిత ట్రాకింగ్ బ్యాండ్ ఏర్పాటు చేసి పోలీసు వారి సహకారంతో ప్రత్యేకంగా మొట్టమొదటిసారిగా మహాశివరాత్రి నందు ఏర్పాటు చేసి వారి కదలికలు గమనించి తప్పిపోకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 27వ తేదీన శ్రీకాళహస్తి స్థానికులకు టికెట్ ధర లేకుండా ఉచిత దర్శనానికి అవకాశం కల్పిస్తున్నామని ఆరోజు భక్తులకు కూడా పాలు బిస్కెట్ వాటర్ బాటిల్ అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ లాంఛనాలతో జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించడానికి ముఖ్యమంత్రి వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. వీఐపీలకు ప్రత్యేక టైమ్ స్లాట్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అలాగే సదరు ఏర్పాట్లకు అదనంగా అవసరమయ్యే నిధులను దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి అందించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ మంత్రులు సూచించిన విధంగా అన్ని చర్యలు చేపడతామని, భక్తులకు గిరి ప్రదక్షిణ ప్రాంతం రహదారి మరమ్మత్తులు చేయిస్తామని, మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అన్ని ఏర్పాట్లు సమన్వయంతో పూర్తిస్థాయిలో చేపడతామని తెలిపారు.గతంలోనే ఒక సమన్వయ సమావేశం నిర్వహించామని తెలుపుతూ గుడిమల్లం దేవాలయం చాలా ప్రసిద్ధిగాంచినదని ఆ దేవాలయం వద్ద కూడా ఏర్పాట్లు అన్ని విధాల చేపడుతామని తెలిపారు. మహాశివరాత్రి సమయంలో గ్రామాల్లో కొన్ని ప్రాంతాల్లో మూఢనమ్మకాల మేరకు బాల్య వివాహాలు చేపడతారని వాటిని నివారించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. సుమారు 8 నుండి 10 లక్షల భక్తులు వచ్చే అవకాశం ఉందని తెలుపుతూ పర్యాటక శాఖ వారిని సమన్వయం చేసి పలు కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. దర్శనం టోకెన్లు క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా పొంది దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేపడుతున్నామని, అదనపు బస్సుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, విఐపి పార్కింగ్ ప్రాంతాలను ఎంఎల్ఏ సూచించిన స్కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం పరిశీలిస్తామని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ స్కిట్స్ లో విఐపి పార్కింగ్ ఏర్పాటుకు పరిశీలించి చర్యలు తీసుకుంటామని, శ్రీకాళహస్తి స్థానికులకు దర్శన భాగ్యం ఉచితంగా కల్పించాలని లడ్డు ప్రసాదాలు ఉచితంగా అందించాలని రహదారి నిర్మాణాల మరమ్మత్తుల అంశాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని పలు సూచనలు చేయగా మంత్రులు, కలెక్టర్ సానుకూలంగా స్పందించగా వారందరికీ ఎంఎల్ఏ ధన్యవాదాలు తెలిపారు. నైట్ విజన్ డ్రోన్ కెమెరాలు వినియోగం ద్వారా పర్యవేక్షణకు సూచనలు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్, క్రౌడ్ మేనేజ్మెంట్ తగినంత బందోబస్తు ఏర్పాటు చేపడతామని వివరించారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు, హాస్పిటల్ టై అప్, తగినంత మంది వాలంటీర్లు ఏర్పాటు, వారు సక్రమంగా విధులు నిర్వర్తించాలని కోరారు. డ్రోన్ పర్యవేక్షణ, కంట్రోల్ రూమ్ ఏర్పాటు ఉంటుందని తెలిపారు.

ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించుటకు ప్రభుత్వం, మంత్రులు, జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో చర్యలు చేపడుతున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజలందరిపై శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత కాళహస్తీశ్వర స్వామి ఆశీస్సులు ఉంటాయని తెలిపారు.సమావేశానికి ముందు ఆలయానికి చేరుకున్న మంత్రులకు ఆలయ మర్యాదలతో అర్చకులు, ఆలయ కార్య నిర్వహణాధికారి స్వాగతం పలుకగా మంత్రులు స్వామి వారిని, అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వారికి దత్తాత్రేయ స్వామి వద్ద వేద పండితులు ఆశీర్వచనం పలుకగా ఆలయ ఈ.ఓ బాపిరెడ్డి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఉచిత అన్నదాన భోజనశాల నందు భక్తులకు అన్నం వడ్డించిన మంత్రులు. ఆహారం ఏర్పాట్లపై మంత్రులు ఆరా తీయగా సంతృప్తి వ్యక్తం చేసిన భక్తులు. ఈ సమావేశంలో ఆర్డిఓ శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి మండల ప్రత్యేక అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి, జ్ఞాన ప్రసూనాంబ దేవి

# అమ్మవారిని దర్శించుకున్న మంత్రులు

**శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్)** శ్రీకాళహస్తీశ్వర స్వామి, జ్ఞాన ప్రసూనాంబ దేవి అమ్మవారిని దర్శించుకున్న తిరుపతి జిల్లా ఇన్చార్జి మంత్రి, ఆం.ప్ర రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఆం.ప్ర రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి. ఆలయానికి చేరుకున్న మంత్రులకు ఆలయ మర్యాదలతో అర్చకులు, ఆలయ కార్య నిర్వహణాధికారి మంత్రులకు స్వాగతం పలుకగా మంత్రులు స్వామి వారిని, అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వారికి గురు దర్శనా మూర్తి స్వామి వద్ద వేద పండితులు ఆశీర్వచనం పలుకగా ఎంఎల్ఏ బొజ్జల సుధీర్ రెడ్డి, ఆలయ ఈ.ఓ శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఉచిత అన్నదాన భోజనశాల నందు భక్తులకు అన్నం వడ్డించిన మంత్రులు. ఆహారం ఏర్పాట్లపై మంత్రులు ఆరా తీయగా సంతృప్తి వ్యక్తం చేసిన భక్తులు



మహాశివరాత్రి పర్వదినం ఏర్పాట్లపై పలు శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్న తిరుపతి జిల్లా ఇంచార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



మంత్రుల వెంట జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, ఈఓ బాపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముదిరాజ్ జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారం

## ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** జిల్లా కేంద్రంలోని కళ్యాణ లక్ష్మి గార్డెన్స్ లో జరిగిన రాజన్న సిరిసిల్ల జిల్లా ముదిరాజ్ సంఘ కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన చోక్కల రామ్ ముదిరాజ్ ప్రమాణ స్వీకారం చేశారు. చోక్కల రామ్ ముదిరాజ్ అను నేను శ్రీ పెద్దమ్మ తల్లి రాజన్న సిరిసిల్ల జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైనను, నా ముదిరాజ్ జాతి సమగ్ర అభివృద్ధి మహా ఉద్యమంలో పాల్గొని, నిస్వార్థంతో నిక్షతపాతంగా నీతి నిజాయితీతో పట్టుదలతో నిరంతర కృషితో అందరి సహకారంతో, సంఘం గౌరవ ప్రతిష్టను పెంచడానికి క్రమశిక్షణతో తోటి సభ్యులందరికీ ఆదర్శంగా ఉంటానని సభాముఖంగా ప్రమాణం చేస్తున్నానని ప్రమాణ స్వీకారం చేశారు. మిగతా కమిటీ సభ్యులందరూ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల అందురు కలసి గట్టుగా మొన్నటి ఎన్నికల్లో ఎన్నుకున్న నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లాలో ఉన్న ముదిరాజ్ కులస్తులకు నూతన కార్యవర్గం ఒక దిక్సూచిగా అండగా ఉండాలన్నారు. ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలునుం అందరికి అందేలా చూడాలి. రాబోవు రోజుల్లో ముదిరాజుల అభివృద్ధి కి పాటు పడాలి.కులం ఒక బలం బలగం లాగా పని చేస్తుంది. మనం కలసి గట్టుగా ఉండి ఇతర కులాలను కలుపు కొని రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలి. గ్రామాల్లో ప్రశ్నించే వారికి గొప్ప గుర్తింపు ఉంటుంది. మీకు నేను అండగా ఉంటా. సాటి బీసీ బిడ్డలుగా బీసీ, ఎస్టీ ఎస్సీ, లకు అండగా ఉండాలి. పని చేసిన వారికి ప్రజలు తప్పకుండా పట్టం కడతారు. వారికి గుర్తింపు తప్పకుండా వస్తుంది. నాకు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకున్నా ఈ రోజు మీ ముందు ఉన్నా. ముదిరాజ్ ల చిరకాల కోరిక బీసీ డి నుండి బీసీ ఏ లోకి మార్చడానికి నా వంతు ప్రయత్నం చేస్తా. మిడ్ మానేరు డ్యాం లో చేపల పెంపకానికి కేజీ కల్చర్ ద్వారా సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. మత్స్యకారులు ఈ పథకాన్ని వియోగించుకోవాలి.ప్రభుత్వం తరఫున సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. రాహుల్ గాంధీ దేశంలోని అసమానతలు రూపుమాపడానికి కుల గణన జరగాలని తెలియజేశారు. దానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో కుల గణన నిర్వచించడం జరిగింది. బీసీ ల రిజర్వేషన్ పెంచడం జరుగుతుంది. ప్రజా ప్రభుత్వంలో



ఇంచుమించు 50 కోట్లతో 16 కలలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. రానున్న రోజుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనర్టీ లము అందరూ కలసి గట్టుగా ఉండాలి. మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం.మహాత్మా జ్యోతి రావు పూలే పేరును ప్రజా ప్రభుత్వంలో ప్రగతి భవన్ కు ప్రజా భవన్ గా నామకరం చేశారు. మహనీయుల అడుగు జాడల్లో నడుస్తూ ముందుకు పోదాం. ముదిరాజ్ జిల్లా సంఘ భవనానికి నా వంతు కృషి చేస్తా. ముదిరాజ్ లకు అండగా ఉంటానాని సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల ముదిరాజ్ సంఘం నాయకులు, ముదిరాజులు తదితరులు పాల్గొన్నారు.

## ఏసిపి విష్ణుమూర్తి, సీనియర్ విలేకరి శివమూర్తి లకు మాతృ వియోగం

### నివాళులర్పించిన డెమోక్రటిక్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు



**జూలూరుపాడు (ప్రశ్న న్యూస్)** ఏసిపి సబ్బతి విష్ణుమూర్తి, సీనియర్ విలేకరి సబ్బతి శివమూర్తిల తల్లి సబ్బతి మంగాయమ్మ అనారోగ్యంతో శుక్రవారం కన్నుమూశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడులోని స్వగృహంలో ఆమె పార్థివదేహానికి డీజేయూ జిల్లా కన్వీనర్ సీమకుర్తి రామకృష్ణ, కో కన్వీనర్ లు చెంగపొంగు సైదులు, అఫ్జల్ పఠాన్, అభ్యుదయ కళాసేవాసమితి అధ్యక్షులు మద్దెల శివకుమార్, రిపోర్టర్ మురళి కృష్ణ తదితరులు పూలమాల వేసి నివాళు లర్పించారు.

## వైభవంగా మార్కండేయ శోభాయాత్ర



**ఎల్లారెడ్డిపేట( ప్రశ్న న్యూస్)** మండల కేంద్రంలోని మార్కండేయ స్వామి ఆలయంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలను నిర్వహించారు. అర్చకులు ఆనందయ్య శర్మ, ఉమా శంకర్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం గణపతి, గౌరీ, కలశ పూజ లింగార్చన తదితర కార్యక్రమాలను జరిపించారు. మంత్రోత్సవాల నడుమ హోమం ఘనంగా నిర్వహించారు. దంపతులు పాల్గొని పూజలు చేశారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి మంగళ హారతులు సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఏఎంసి చైర్ పర్సన్ సబేరా బేగం గౌస్, ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, తాజా మాజీ జెడ్పిటిసి లక్ష్మణ్ రావు, ప్రముఖ వైద్యుడు సత్యనారాయణ స్వామి, తాజా మాజీ ఎంపీటీసీ నాగరాణి, ఆయా గ్రామాల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదానం చేశారు. సాయంత్రం గ్రామ పురవీధుల గుండా స్వామి వారి శోభాయాత్రను కన్నుల పండుగ నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసయ్య, మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు బాబు, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు దేవాంతం, ప్రధాన కార్యదర్శి రమేష్, ఉపాధ్యక్షులు దేవదాస్, సుదర్శన్ సంయుక్త కార్యదర్శి అంబదాస్, కోశాధికారి బాలరాజు యూత్ అధ్యక్షుడు భాస్కర్ కార్యదర్శి, విష్ణుమూర్తి ఉపాధ్యక్షులు శ్రీనివాస్,సభ్యులు భాస్కర్, శ్రీకాంత్, మనోహర్ రమేష్, అజయ్, రవి, భీమేశ్వర్ నందన్, రాజు, నాయకులు గౌస్ రామ్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, లింగాగౌడ్ కిషన్, ఎల్లయ్య, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాగ రాజ్ మహా కుంభమేళకు వెళ్లి తిరిగి వచ్చిన సత్సంగ సధనం భక్త బృందం



**ఎల్లారెడ్డి పేట (ప్రశ్న న్యూస్)** ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ రాజ్ మహా కుంభమేళకు ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని సత్సంగ సదనానికి చెందిన భక్తబృందం వెళ్లి తిరిగి స్వగ్రామాలకు చేరింది. సత్సంగ సధనం భక్త బృందానికి చెందిన లక్ష్మమ్మ ఆద్వర్యంలో రాజన్నపేట గ్రామానికి చెందిన ద్యాప దేవయ్య ఆద్వర్యంలో మరో భక్త బృందం ప్రయాగ రాజ్ వెళ్ళి తిరిగి వచ్చారు. ప్రతిరోజు ప్రయాగ రాజ్ మహా కుంభమేళ సందర్భంగా మూడు నదులు కలిసే చోట గంగ స్నానాలు ఆచరించి, కోట్లాది మంది వచ్చి స్వామి వారిని దర్షించుకొని పునితులయ్యారని తెలిపారు. ప్రయాగ రాజ్ కు వచ్చి పోయో వివిధ వాహనాలలో కొట్లాది మందికి ఇబ్బందులు ఏర్పడకుండా అక్కడి ప్రభుత్వం అన్ని ఉచిత వసతులు కల్పిస్తున్నారని, ఉత్తరప్రదేశ్ ముఖ్య మంత్రి అదీత్య యోగి కి భక్త బృందం కృతజ్ఞతలు తెలిపింది.

## పేద ప్రజలకు అక్కరకు రాని కేంద్ర బడ్జెట్



**హైదరాబాదు (ప్రశ్న న్యూస్)** బిజెపి ప్రభుత్వం ప్రకటించిన 50.65 లక్షల కోట్ల బడ్జెట్లో తెలంగాణ వాటా ఎంత.? రాష్ట్రనికి చెందిన బీజేపీ ఎంపీలు ప్రజలకు ఏం సమాధానం చెబుతారు. ప్రజల్లో ఎలా తిరుగుతారని కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ గుండ్లపల్లి సత్యనారాయణ ప్రశ్నించారు.

తెలంగాణకు ప్రత్యేకంగా ఎక్కడా బడ్జెట్ కేటాయింపులు లేవు. 8 బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ తెలంగాణ అభివృద్ధిపై పైసా అదనంగా తీసుకురాకపోవడం తెలంగాణ మీద, తెలంగాణ ప్రజలపట్ల ఉన్న చిత్తశుద్ధిని చూపించిందన్నారు. హైదారాబాద్ లో ప్రతిష్ఠాత్మకమైన మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీల ఏర్పాటు, మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ లకు కేంద్రం తన బడ్జెట్లో కనీస సహాయాన్ని ప్రకటించకపోవడం దుర్మార్గం అన్నారు. కనీస మద్దతు ధర కోసం కొంతకాలంగా దేశవ్యాప్తంగా రైతన్నలు ఆందోళనలు చేస్తున్నప్పటికీ కనీస మద్దతు ధర మాటే లేదు. అంతా కార్పోరేట్ల అనుకూల బడ్జెట్ మాత్రమే అని మండిపడ్డారు.ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల కల్పిస్తామన్న ప్రధానమంత్రి హామీ.. ఇక మూలన పడ్డట్టే నా ఉద్యోగాల కల్పన విషయంలో బడ్జెట్లో ప్రతిపాదనలు ఏవీ కనిపించలేదు. ఉపాధి కల్పన పరిశ్రమల ఏర్పాటు పై దృష్టి సారించలేదు. త్వరలో బీహార్ ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక ప్యాకేజీ ప్రకటిస్తున్నారు తప్ప దక్షిణ భారతదేశ అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు.అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందినప్పుడే, దేశం అభివృద్ధి చెందినట్లు అనేది మోడీ ప్రభుత్వం గుర్తుఎరుగకపోవడం బాధాకరంఅన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా ,కార్మిక ,రైతు వ్యతిరేక యూనియన్ 2025 బడ్జెట్

## సీపీఎం జిల్లా కార్యదర్శి కె నర్సమ్మ



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** కేంద్ర బీజేపీ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ 2025 వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టినది కార్పొరేట్లకు రాయితీలు పేదలకు భారాలు మోపే బడ్జెట్ గా ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి కె.నర్సమ్మ అన్నారు.కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ పేదలను విస్మరించిన బడ్జెట్ ను వ్యతిరేకించినకేంద్ర బడ్జెట్ 50 , 65,345 లక్షలకోట్ల బడ్జెట్ లో గ్రామీణ పేదలకు రాయితీలను కట్ చేసి బడా కార్పొరేట్లకు రాయితీలను ఇచ్చింది . పేదలకు రైతాంగానికి సబ్సిడీలను వదిలించడాన్ని ఆమె మండిపడ్డారు. తెలంగాణ ప్రజల కొనుగోలు శక్తిని పెంచే గ్రామీణ ఉపాధి హామీ పనికి గత సంవత్సరం కేటాయించిన 86 వేల కోట్లను మాత్రమే బడ్జెట్లో చూపింది ఆహార భద్రతకు పెద్ద ఎత్తున కోత విధించింది. గత సంవత్సరం బడ్జెట్లో 2.75 కోట్లు కేటాయించగా ఏ బడ్జెట్లో 2.4 కోట్లకు కుదించింది. ఇది దేశంలో ఉన్న 24 కోట్ల రేషన్ కార్డుల లబ్ధిదారులకు కోలుకోవాలని దెబ్బ తగిలిందన్నారు. యూరియా సబ్సిడీని గత బడ్జెట్లో 1.19 లక్షల కోట్లు కేటాయించిన ప్రభుత్వం 1.18 లక్షల కోట్లకు కుదించింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పేదలకు ఇండ్ల నిర్మాణం చేయడానికి గత బడ్జెట్లో 54,500 కోట్లు కేటాయించిన ప్రభుత్వం 32,486 కోట్లకు కుదించింది. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కేటాయింపులు సంక్షేమ విద్యార్థుల స్కాలర్షిప్లు , ఫీజు రియంబర్స్మెంట్, సామాజిక పింఛన్లు ,అంగన్వాడీ కేంద్రాలకు నిధుల కేటాయింపు వంటి వాటి ఊసే లేదన్నారు. గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరాకు గత బడ్జెట్లో 70 వేల కోట్లు కేటాయించిన ప్రభుత్వం ఈసారి 67 వేల కోట్లకు కుదించిందన్నారు.మరొక పక్క ప్రభుత్వ భూములు అమ్మకం ద్వారా 10 లక్షల కోట్లను ఆదాయం సమకూర్చుకుంటామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించడం ఆందోళన కలిగించే అంశం అన్నారు. తక్షణమే ఈ ప్రతిపాదనలో వెనక్కి తీసుకొని సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ రాష్ట్రానికి మరోసారి గాడిద గుడ్డు ఇచ్చిన ఘనత బిజెపి పార్టీ దే

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గజిని వెంకట గౌడ్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** శనివారం నాడు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి చిల్లి గవ్వ తీసుకురాకపోయినా బిజెపి పార్టీకి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు 8 ఎంపీలు ఉండి తెలంగాణ సమాజానికి సిగ్గుచేటువని కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గజిని వెంకట్ గౌడ్ తెలిపారు, ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు కేటాయింపులు చేయడం సంతోషం , ఇందులో మాకు ఎలాంటి బాధ లేదు , కానీ తెలంగాణ పరిస్థితి ఏమిటో బిజెపి ఎంపీలు కేంద్ర మంత్రులు చెప్పాలి కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ ఇంత వివక్ష ఎందుకని కాంగ్రెస్ పార్టీ నాయకులు గజిని వెంకట్ గౌడ్ డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయించకపోవడంపై కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ అంటే ఎంత చిన్న చూపు చూస్తుందో మరోసారి పార్లమెంట్ సాక్షిగా ఈ బడ్జెట్ రుజువైందని కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గజిని వెంకట్ గౌడ్ తెలిపారు .

# తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో తీవ్ర అన్యాయం

## సీఎంగా ఉంటూ బిజెపికి గులాంగిరి చేస్తున్న బడే భాయ్ - చోటే బాయ్

## కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు సంతోష్ రావు



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )** కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయించకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు ఈసందర్భంగావారుమాట్లాడుతూ బడ్జెట్ను బిజెపి తన రాజకీయ అవసరాలకే ఉపయోగించుకుంటూందని తప్ప దేశ సమ్మెత వృద్ధిని ఏమాత్రంపట్టించుకున్నట్లు లేదు ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదు అని కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు తెలిపారు, దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన కేంద్ర ఆర్థిక మంత్రి వర్యులు నిర్మల సీతారామన్, దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్లో ప్రవేశ పెట్టడం చాలా బాధాకరమని వారు తెలిపారు, బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదు, తెలంగాణ ప్రాంత ప్రజలకు విలువలేదు ఇది కేవలం కేంద్ర బడ్జెట్ లా లేదు కేవలం మూడు నాలుగు రాష్ట్రాల బడ్జెట్ లాగా ఉంది తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు తెలంగాణతో తమకు సంబంధం లేదని బడ్జెట్ ద్వారా మరొక్కసారి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్మించింది కేంద్ర జిడిపికి 5.1 శాతం కంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోసపోయింది తెలంగాణకు నిధులు రాబట్టుకోవడంలో రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా విఫలమైందని కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు ధ్వజమెత్తారు .

# ఫిబ్రవరి 4న విద్య కమిషన్ ప్రజా అభిప్రాయ సేకరణ.

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మంథని ( ప్రశ్న న్యూస్)** సమీకృత జిల్లా కలెక్టరేట్లో తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చే రాష్ట్ర నూతన విద్య పాలసీ రూపకల్పన పై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర రాష్ట్ర విద్యా పాలసీ రూపకల్పన కోసం విద్యా కమిషన్ కు బాధ్యతలు అప్పగించిందని, ఇందులో భాగంగా తెలంగాణ విద్యా కమిషన్ జిల్లాలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. మన పెద్దపల్లి జిల్లాలో సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం నందు ఫిబ్రవరి 4న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు తెలంగాణ విద్యా కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ప్రజాభిప్రాయ కార్యక్రమంలో టీచర్లు, జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ ప్రొఫెసర్, ఇంజనీరింగ్ కళాశాల పిజి కళాశాలల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు , విద్యా నిపుణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ అభిప్రాయాలను విద్యా కమిషన్ కు తెలియజేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# మెదక్ జిల్లా సుపరిపాలన అందించే దిశగా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి

## కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్ వివిధ శాఖల అధికారులతో ఈ ఆఫీస్ విధానం, అధికారుల సమయపాలన, , ప్రత్యేక అధికారులు మండలాలలో క్షేత్ర స్థాయి పర్యటనలు సంబంధిత అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల ద్వారా ఫైల్స్ ప్రతిదీ ఈ ఆఫీస్ విధానంలోనే రావాలని మాన్యువల్ ఫైల్స్ చూడడం జరగదని చెప్పారు, ఈ ఆఫీస్ విధానాన్ని పగడ్బందీగా అమలు జరగాలని సూచించారు. ఈ ఆఫీస్ విధానం అనేది ఒక సమర్థవంతమైన పాలనకు దిక్సూచిగా పనిచేస్తుందని తెలిపారు. ఈ ఆఫీసులో ఫైల్స్ పంపినప్పుడు అధికారుల దగ్గర ఎన్ని రోజులు పెండింగ్ ఉన్నాయో అనేది స్పష్టంగా తెలుస్తుందని అందువల్ల కలెక్టర్ తో సహా ప్రతి ఆఫీసర్ పై జవాబుదారితనం పెరుగుతుందని తెలిపారుఅధికారులు సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. ప్రత్యేక అధికారులు మండలాల్లో క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పర్యటించాలన్నారు.సామాజిక కార్యక్రమాల్లో , సామాజిక రుగ్మతలు నియంత్రించడంలో అదికారులు పాల్గొనలన్నరు.అధికారులందరూ తుచ తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించలాన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, ఇతర శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## - మంథని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజను, ఘనంగా సన్మానించారు.



**మంథని ( ప్రశ్న న్యూస్)** సమైక్య రాష్ట్రంలో మున్సిపాలిటీలు అంటే మురికి కూపాలుగా ఉండేవి.బల్దియాలు అంటే ఖాయా పియా చల్దియా అనే సామెత ఉండేది.కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం



ఏర్పడిన తర్వాత కేసీఆర్ పట్టణాల అభివృద్ధి కోసం ప్రత్యేక విజన్ తో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.అందుకే అర్థిక ఇంజన్లుగా ఉన్న పట్టణాలను, సమగ్రంగా డెవలప్ చేయాలని అనేక కార్యక్రమాలు చేపట్టాం.పట్టణీకరణ ఆపాలని కొన్ని దేశాలు చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయి.. పట్టణాల విస్తరణ అపడం వీలు కాదు కానీ ప్రభుత్వాలకు వాటిని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి మాత్రం అవకాశం ఉంటుంది.అందుకే ఆ దిశగా పదేళ్లు పనిచేశాం.. చేసిన పనిని అభివృద్ధి నివేదికల రూపంలో ప్రజల ముందుంటారు10 సంవత్సరాలు పాటు జరిగిన పట్టణాల అభివృద్ధి కేవలం డైలాగులు కొడితే కాలేదు.పక్కా ప్రణాళికతో పాటు అవసరమైన సంస్కరణలు నిరంతర పర్యవేక్షణ అవసరమైన నిధులు అందించడం వంటి నిరంతర ఫోకస్ తోనే తెలంగాణలోని పట్టణాలు ఈరోజు మోడల్ పట్టణాలుగా తయారయ్యాయి .తెలంగాణ పట్టణాలకు పది సంవత్సరాల్లో అనేక జాతీయ అవార్డులు దక్కాయి.గత పది సంవత్సరాలుగా మున్సిపల్ చైర్పర్సన్లు, కౌన్సిలర్లు పట్టణాల అభివృద్ధి కోసం అద్భుతంగా పనిచేశారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి పూర్తి చేశారు. ఈపదవీ కాలం ముగిసిన చైర్మన్లు, కౌన్సిలర్లు ప్రజల్లోనే ఉండాలి%ొ% మళ్లీ ఎన్నికలు వస్తే ప్రజలు మిమ్ములను గెలిపించుకుంటారు.

# ట్రాక్టర్ అదుపుతప్పి ఒకరు మృతి

## - అతివేగంతో నడపడం వల్ల ఘటన




**ధర్పల్లి( ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ దుబ్బాక గ్రామ చెందిన బొల్లారం సాయిలు(52) ధర్పల్లి నుండి యూరియా సంచులు తీసుకురావడానికి వెళ్లే సమయంలో ట్రాక్టర్ ను అతివేగంతో నడపడం వల్ల అదుపుతప్పి పక్కనే ఉన్న పంట చేనులో ట్రాక్టర్ బోల్తాపడి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకుని ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కొడుకు బొల్లారం సుధీర్ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయడం వల్ల కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ధర్పల్లి ఎస్సై రామకృష్ణ తెలిపారు.

# శ్రీకాళహస్తి దేవాలయ నూతన సిఆర్ఓ, పిఆర్ఓ భవనాన్ని ప్రారంభించిన మంత్రి



**శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్)** శ్రీకాళహస్తి దేవాలయ నూతన సిఆర్ఓ, పిఆర్ఓ భవనాన్ని ప్రారంభించిన తిరుపతి జిల్లా ఇన్చార్జి మంత్రి ఆం.ప్ర రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, శ్రీకాళహస్తి దేవాలయం ఈఓ బాపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఊరందూరు ఎస్సీ కాలనీ నందు పింఛన్ పంపిణీ



**శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్)** శ్రీకాళహస్తి మండలంలోని ఊరందూరు ఎస్సీ కాలనీ నందు పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్. ఎండోమెంట్ మినిస్టర్ ఆనం రా%శీ%నారాయణరెడ్డి, మరియు స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.. స్వయంగా ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. వారికి ప్రతినెల పెన్షన్లు అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులు వద్ద వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి లబ్ధిదారుడు తమకు ప్రతినెల పింఛన్ ఒకటో తేదీ నాటి ఉదయం కల్లా తమ ఇంటికి అధికారులు తమకు పింఛన్ అందజేస్తున్నారని, తమకు పిచ్చలు నెలల అందజేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ధన్యవాదాలు అంటూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులకు తెలియజేశారు.

# కృష్ణార్జునులతోనే అభివృద్ధి సాధ్యం:అసోసియేషన్ పెద్దలు



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డు నూతనంగా కొలువు తీరిన కమిటీ ఛైర్మన్, వైస్ చైర్మన్నీసన్మానించి సికింద్రాబాద్ వెజిటబుల్ కమిషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు, కార్యదర్శి.సోమ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేకత ఉందని,ఈ మధుర స్మృతులు మరిచిపోలేని అనుభూతి కల్పించిందన్నారు.అలాగే కమిటీ ఛైర్మన్, వైస్ చైర్మన్, సెక్రటరీ త్రీ మూర్తులు కలిస్తే అభివృద్ధిని ఆపేది ఎవరితరం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే బోయిన్ పల్లి ఏఎంసీలో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కృష్ణార్జునులు అయిన ఛైర్మన్ రాగిరి ఆనంద్ బాబు, వైస్ చైర్మన్ దేవేందర్ కి సికింద్రాబాద్ వెజిటబుల్ కమిషన్ ఏజెంట్ల అసోసియేషన్ తరపున చిన్న విజ్ఞప్తి అంటూ సమస్కరమైన నమస్కారం చేసి అందరినీ ఆకట్టుకున్నారు సోమ.ఏదేమైనా ట్రైడర్స్ కోరికలు చాలా చిన్నవే వీలైనంత త్వరగా తీర్చే దిశగా కమిటీ అడుగులుచేస్తుందన్నారు బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు.అలాగే వైస్ చైర్మన్ దేవేందర్ నవ్వుల పూవ్వులు వికసించేల నవ్వించారు.ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి మార్కెట్ యార్డు ఉన్నత శ్రేణి గ్రేడ్ వన్ అధికారి వెంకన్న, సికింద్రాబాద్ వెజిటబుల్ కమిషన్ ఏజెంట్ల అసోసియేషన్ కార్యదర్శి చంద్రారెడ్డి,ఉపాధ్యక్షుడు మిర్యాల శ్రీనివాస్,ట్రెజరీ పీకే.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# “100”ఏళ్ల వీర్ హనుమాన్ గుడిలో అన్నదానం



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** భక్తితో భగవంతుని కొలిచే ప్రతి భక్తునికి దేవుడి ఆశీస్సులు ఉంటాయని సనాతన ధర్మం చేరుతుంది.విశ్వాసం, నమ్మకం మనిషినిలుపెడుతుందినడానికి అతిశయోక్తి లేదు.అలాగే త్రేతాయుగం, ద్వాపరయుగాల్లో మానవ రూపంలో అవతరించిన ధర్మాన్ని చాటారు.కలియుగంలో దేవుళ్ళు ఎత్తైన కొండల్లో కొలువుతీరి భక్తులకు దర్శనమిస్తున్నారు.సత్యం, అసత్యాన్నికి మధ్య జరిగే పోరాటంలో అమాయకులు బలౌతున్నారు.ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ తిరుమలగిరి చౌరస్తాలో ఉన్న వీర్ హనుమాన్ దేవాలయం ప్రత్యేకత ఏమిటంటే, వీర్ హనుమాన్, వీరభద్రస్వామి సంయుక్తంగా వెలిచారు.(స్వయం భూం ఆలయం)గతవంద సంవత్సరాల క్రితం తిరుమల గిరి వాసులు స్వామి వారి రూపాన్ని చూసి దేవాలయాన్ని నిర్మించారు.అప్పటి నుంచి స్థానికులు తండోపతండాలుగా తరలి అయ్యగారికి దీప,దూప నైవేద్యాలు సమర్పించేవారు.ఈ సందర్భంగా స్థానిక భక్తులు మేరుపాటి నర్సింహారెడ్డి,కుప్పా గంగాధర్ గౌడ్ ఇద్దరు కలిసి గత పన్నెండు సంవత్సరాలుగా ఏడాదికి ఒకసారి వచ్చే హనుమాన్ జయంతి రోజున ప్రత్యేక పూజలు నిర్వహించడమే కాకుండా దేవాలయానికి వచ్చిన భక్తులకు అన్నతీర్థ ప్రసాదాలు అందజేశారు.కాలక్రమేనా గత రెండేళ్లుగా ప్రతి నెల మొదటి వారంలో వచ్చే మొదటి శనివారం రోజున తెల్లవారుజామున స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడమే కాకుండా భక్తుల కోసం అన్నదానం నిర్వహిస్తున్నారు.అలాగే ఈ దేవాలయం ప్రత్యేకత వీర్ హనుమాన్, వీరభద్రస్వామి కోరిన కోర్కెలు తీర్చే స్వామి అని విశ్వసిస్తారు.ఈ కార్యక్రమంలో రవీందర్ గుప్తా, యాదగిరి ,అశోక్ నాయక్, హరీష్ కుమార్, నవీన్, శంకర్ ఆనంద్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో రెచ్చిపోతున్న ఇసుకాసురులు

- అక్రమ రవాణాపై కళ్ళు మూసుకున్న అధికారులు
- అక్రమార్కులకు పరోక్షంగా సహకారం
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- చక్రం తిప్పుతున్న నాయకుడు
- ఎమ్మెల్యే పేరు చెప్పి దర్జాగా దందా



**సుజాత నగర్ (ప్రశ్న న్యూస్)** మండలంలో కొందరు నాయకులు, ఓ పత్రిక విలేకరి లారీలతో రాఘవాపురం నుండి మట్టిని అక్రమంగా తోలుతున్నా సంబదిత అధికారులు కన్నెత్తి కూడ చూడటం లేదు. ఇదే క్రమంలో మరో వ్యక్తి నేను తక్కువా అంటూ ఎదుళ్లవాగు, రాఘవాపురం నుండి పగలు, రాత్రి కూడా ఎవరిని లెక్కచేయకుండా గత కొద్ధినెలల నుండి ఇసుకను జేసీబీ పెట్టి తోలుతున్న పట్టించు కొవటంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏదో నామమాత్రపు కంటితుడుపు చర్యగా ఎప్పుడో ఒక్కసారి ట్రాక్టర్ పట్టుకున్న సదరు నాయకుడు చెప్పడంతో వదిలేస్తున్నారని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మమ్మల్ని అడ్డుకుంటే అంతు చూస్తామంటున్న ఆ నాయకుడికి అధికారులు సైతం భయపడే పరిస్థితి ఉందని, ఆ నాయకుడి వత్తిళ్ళు అతని అనుచరులు చేసే అక్రమ మట్టి ఇసుక రవాణాను నిలవరించలేక అధికారులు అవస్తలు పడుతున్నారని మండలంలో చర్చించుకుంటున్నారు. గత 5 సంవత్సరాల కాలంలో మండలంలోని వాగు నుండి ఎంత ఇసుక తోలారో ఈ ఒక్క సంవత్సరంలోనే అంత ఇసుక మాయం అయిందని మండల ప్రజలు అనుకుంటున్నారు.

# జర్నలిస్టులపై అక్రమ కేసులు ఆపండి - టిజెఎస్ఎస్

- ప్రజా సమస్యలు, అవినీతి, అక్రమాలు రాయడమే నేరమా.?
- జర్నలిస్టును టార్గెట్ చేసిన ఏ ప్రభుత్వానికైనా మనుగడ లేదు
- రేవంత్ రెడ్డి సర్కార్ లో సైతం జోరుగా జర్నలిస్టులపై అక్రమ కేసులు
- ప్రజల సమస్యలు, అవినీతి, అక్రమాలు రాసే జర్నలిస్టులు కనుమరుగు
- అక్రమ కేసులు తట్టుకోలేక జర్నలిజానికి దూరం అవుతున్న సీనియర్లు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులపై పెడుతున్న అక్రమ కేసులను వెంటనే ఆపాలని తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం పేర్కొంది. కమిటీ సభ్యులు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సమావేశమై తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న కేసులపై ప్రజా సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే వాస్తవాలు రాసే జర్నలిస్టులపై అవినీతి అక్రమాలు చేసే వాళ్ల ఫిర్యాదులు చేశారన్న నేపంతో తప్పుడు కేసులు పెట్టడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే కాకుండా ప్రజా సమస్యలను వ్రాస్తున్న జర్నలిస్టులపై కొంతమంది రాజకీయ నాయకులు వాళ్ల అవినీతి అక్రమాల దందాలకు జర్నలిస్టులు అడ్డువస్తున్నారని స్థానిక పోలీసుల సహకారంతో తప్పుడు కేసులు పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇదే కాకుండా ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతుంటే ప్రతిపక్ష నాయకులు ప్రజా సమస్యలపై పోరాటం చేయడం మర్చిపోయారని దానితో సమస్యలు తీరడం లేదన్నారు. కాబట్టి ప్రజాక్షేత్రంలోకి తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఉంటుందని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కేవలం పత్రికల్లో రాయడమే కాకుండా వాటిని అధికారులు దృష్టికి ఫిర్యాదులతో తీసుకు వెళ్లి తీర్చే వరకు పోరాటం చేయవలసిన సమయం ఆసన్నమైందని సంఘం నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో, ఈఎస్ఐ ఆసుపత్రులలో రోగులకు వైద్యం అందడం లేదని దీనిపై తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం సభ్యులు త్వరలో సందర్శించి రోగుల పరిస్థితిపై పూర్తి వాస్తవాలు సేకరించి ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ ఉపాధ్యక్షులు శ్రీధర్ యాలాల, భవాని, మీడియా స్టేట్ కోఆర్డినేటర్ బాపట్ల కృష్ణమోహన్, ట్రెజరర్ సతీష్, జాయింట్ సెక్రటరీలు కీర్తి రాజ్, మమత, సారిక తదితరులు పాల్గొన్నారు.




### ఫిబ్రవరి 5న తెలంగాణ అసెంబ్లీ

# ప్రత్యేక సమావేశం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 5వ తేదీన జరగనుంది. ఈ సమావేశంలో కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలపై చర్చించనున్నారు. మంత్రివర్గ సమావేశం అనంతరం అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం కానుంది. ప్రభుత్వం కుల గణన నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టనుంది. ఈ విషయాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.కుల గణనపై కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ భేటీలో ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కుల గణన నివేదిక రేపు మంత్రివర్గ ఉపసంఘానికి అందుతుందని తెలిపారు. అనంతరం, ఈ నెల 5న మంత్రివర్గం ముందు కుల గణన నివేదికను ఉంచుతామని చెప్పారు. మంత్రివర్గం ఆమోదం తెలిపిన తర్వాత కుల గణన నివేదికను అసెంబ్లీ ముందుకు తీసుకువస్తామని అన్నారు. ఇందుకోసం ఈ నెల 5న అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమవుతుందని ఆయన వెల్లడించారు.

# బడ్జెట్ ను స్వాగతిస్తున్నాం



అమరావతి (ప్రశ్న న్యూస్) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్ పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. మహిళా సాధికారత, యువత, రైతులు, మధ్య తరగతి ప్రజల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని బడ్జెట్ రూపకల్పన చేసినట్టు అర్థమవుతోందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొంటున్న వికసిత్ భారత్ దిశగా నడిపించేలా ఈ బడ్జెట్ ఉందని అభిప్రాయపడ్డారు. రాజకీయ అవసరాల కంటే దేశం, దేశ ప్రజలు ముఖ్యమని నిర్మలా సీతారామన్ ఈ బడ్జెట్ ద్వారా చాటి చెప్పారని వివరించారు. ఏపీకి ప్రధాని మోదీ ఇస్తున్న సహకారం కేంద్ర బడ్జెట్‌లోనూ కొనసాగించారని పవన్ కల్యాణ్ కొనియాడారు. పోలవరం సవరించిన అంచనాలకు ఆమోదం తెలపడం వల్ల, ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసే అవకాశం లభిస్తుందని వెల్లడించారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు బడ్జెట్ లో రూ. 3,295 కోట్లు కేటాయించారని, తద్వారా ప్లాంట్ పరిరక్షణకు మోదీ సర్కారు కట్టుబడి ఉందన్న విషయం స్పష్టమైందని పవన్ కల్యాణ్ తెలిపారు. కేంద్రం ఇచ్చిన అవశాలను సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సద్వినియోగం చేసుకుంటుందని పేర్కొన్నారు. ఇక, రూ. 12 లక్షల ఆదాయం వరకు ఆదాయ పన్ను మినహాయింపు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్టు పవన్ తెలిపారు. ఇటువంటి నిర్ణయాలు మధ్యతరగతి ప్రజల ఆర్థిక పరిపుష్టికి దోహదం చేస్తాయని వివరించారు.

### బుల్లెట్ గాయాలకు బ్యాండ్

# ఎయిడ్ వేసినట్టుగా బడ్జెట్

**- రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్-2025పై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. బడ్జెట్‌లోని సానుకూల అంశాలు, లోపాల ప్రస్తావన ఎత్తకుండా ఈ బడ్జెట్ "బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుగా ఉంది" అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ దివాళా కోరు ఆలోచనలకు అద్దం పట్టేలా ఈ బడ్జెట్ ఉందంటూ ట్వీట్ చేశారు. "బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ లా బడ్జెట్ ఉంది. ప్రస్తుతం ప్రపంచమంతా అస్థిరత నెలకొంది. ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ, ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తోంది" అని రాహుల్ గాంధీ విమర్శించారు. మరోవైపు ప్రధాని మోదీ బడ్జెట్‌పై ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. దీన్ని దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షల బడ్జెట్‌గా పేర్కొన్నారు.

# వేతన జీవుల ఖాతాల్లో కోతలు, వాతల్లేవ్

**- రూ.12 లక్షల వరకు నో ట్యాక్స్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. రూ. 12 లక్షల ఆదాయం వరకు ఇక పన్ను లేదని పేర్కొన్నారు. వేతన జీవుల ఖాతాల్లో ఇక కోతలు, వాతలు ఉండవని, వారి బంగారు భవితకు ప్రణాళికలు మాత్రమే ఉంటాయని తెలిపారు.ఇది కేవలం పద్దు కాదని, ప్రతి భారతీయ కుటుంబంలో సంతోషాల పొద్దు అని పేర్కొన్నారు. మధ్య తరగతి కుటుంబాల్లో చిరునవ్వులు, వేతన జీవుల ముఖాల్లో సంతోషపు వెలుగులు నింపిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి భారతీయులందరి తరపునా కృతజ్ఞతలు అంటూ ఆయన పేర్కొన్నారు.కేంద్ర బడ్జెట్ 2025-26 కేవలం లెక్కల పద్దు మాత్రమే కాదని, ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికత, స్వావలంబన, వృద్ధి, శ్రేయస్సుతో కూడిన వికసిత్ భారత్ కు ఒక రోడ్ మ్యాప్ అని ఆయన మరో ట్వీట్ చేశారు.రైతు సంక్షేమం నుంచి మధ్యతరగతికి ఉపశమనం వరకు, మహిళలు, యువతకు సాధికారత కల్పించడం నుంచి స్టార్టప్‌లకు ప్రోత్సాహం వరకు, మౌలిక సదుపాయాల కల్పన నుండి పెట్టుబడులను ప్రోత్సహించడం వరకు, ఈ బడ్జెట్ దేశంలోని ప్రతి ఒక్కరి కలను సాకారం చేసే దిశగా సాగిందని పేర్కొన్నారు.సాహసోపేతమైన, సమ్మిళిత, భవిష్యత్తుకు బంగారు బాట పరిచేలా ఉన్న బడ్జెట్‌ను రూపొందించినందుకు ప్రధానమంత్రి మోదీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే దేశ ప్రజలందరి తరపున వారికి ధన్యవాదాలు తెలిపారు

### మాంసం విక్రయాల

# నిబంధనలకు రాం రాం

**- మాంసం విక్రయాలపై పర్యవేక్షనేది - జాడలేని పర్యవేక్షణ అధికారులు**

**- చికెన్ సెంటర్లలో లోపించిన పరిశుభ్రత - చికెన్ నుండి వచ్చే వ్యర్థాలను షాపుల్లోనే నిల్వచేయడంతో తీవ్ర దుర్వాసన**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ఏ సందర్భంలోనైనా ముక్క లేనిదే ముద్ద దిగదు. కానీ ఆ ముక్క ఎంత వరకు సురక్షితమో అనే అనుమానాలు పొడచూపుతున్నాయి. దానికి కారణం వ్యాపారులు స్వార్థంతో నాసిరకం మాంసం విక్రయాల పట్ల మొగ్గుచూపడమే. ఇక సెలవు దినమైన ఆదివారంతో పాటు పండగల సమయంలోను మాంసం విక్రయాలు జోరందుకొని మటన్, చికెన్ సెంటర్ల వద్ద ఉదయం నుండి వినియోగదారులు బారులు తీరుతారు. అయితే మాంసం విక్రయాలకు డిమాండ్ పెరగడంతో వ్యాపారులు స్వార్థంతో వినియోగదారులను మోసం చేస్తున్నారు.

### నిబంధనలకు రాం రాం..

రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో మాంసం విక్రయ వ్యాపారులు నిబంధనలు పాటించడం లేదు. జీవాలు ఆరోగ్యమైనవా లేదా అని ధ్రువీకరించాల్సిన సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో వ్యాపారులు ఇష్టానుసారంగా విక్రయాలు జరుపుతున్నారు. నిబంధనల ప్రకారం మేకలు, గొర్రెలను జంతు వధశాల (కబేలా)లోనే వధించాలి. విధిగా శానిటరీ ఇన్‌స్పెక్టర్, పశుసంవర్ధక శాఖ వైద్యుడు పరిశీలించాలి.

### రౌండ్ సీల్ తప్పనిసరి..

శానిటరీ ఇన్‌స్పెక్టర్, పశువైద్యాధికారి పర్యవేక్షణలో వధించిన జీవాల మాంసంపై సంబంధిత అధికారులు రౌండ్ సీల్ వేసింది మాత్రమే మార్కెట్లలో విక్రయించాల్సి ఉంటుంది. కానీ దాదాపు 75 శాతానికి పైగా వ్యాపారులు ఇళ్లు, దుకాణాల వద్దనే రోగాల బారిన పడిన, వయసు పైబడిన వాటిని వధించి వాటి మాంసాన్ని విక్రయిస్తున్నారు తెలంగాణలో నిత్యం క్వింటాళ్ల కొద్దీ మాంసం విక్రయాలు జరుగుతున్నను ఎక్కడ కూడా అధికారులు తనిఖీలు చేసిన సందర్భాలు కనిపించవు.

### ఈగలు - దోమలు వాలుతున్నా..

మాంసం విషయం అలా ఉంటే దుకాణాలు అపరిశుభ్ర వాతావరణంలోనే కొనసాగుతున్నాయి. మాసంపై ఈగలు, దోమలు, దుమ్ముదూళి మాంసంపై వాలుతున్నాను వ్యాపారస్తులు వినియోగదారులకు మాంసం అంటగడుతున్నారు. దీంతో మాంసం తినేవారు రోగాల బారిన పడుతున్నారు. కొలతల నుంచి మటన్ క్వాలిటీ వరకు వినియోగదారులు మోసపోతూనే ఉన్నారు.

### తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

మటన్ షాప్‌కు వెళ్లినప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే కొంత వరకు మన ఆరోగ్యాన్ని రక్షించుకున్న వారమవుతాము. మటన్ షాపుల ముందు పొట్టేళ్ళ మాంసమన వేలాడదీసిఉన్న మటన్‌ను విక్రయిస్తారు. సాధ్యమైనంత వరకు బయట కనిపించే మాంసాన్నే కొనాలి. ఫ్రిజ్‌లలో నిల్వచేసిన మటన్‌ను కొనొద్దు. మటన్ కొన్నప్పుడు బక్కి (ఫైలేయర్) ను తీసేయమని చెప్పాలి. ఇది ఉంటే మటన్ సరిగా ఉడకదు. గట్టిగా ఉంటుంది. ఫలితంగా తిన్నది అరగదు. అనారోగ్య సమస్యలు వస్తాయి. మాంసాన్ని తూకం వేసేటప్పుడు కూడా జాగ్రత్తలు పాటించాలి. ఇక డోర్ డెలివరీ మాంసాన్ని ఎంత తగ్గిస్తే అంత మంచిది. ఆంస విక్రయకేంద్రాలలో ఎన్నో రోజులుగా నిల్వ చేసిన మాంసాన్ని వినియోగదారులకు అంటగడుతున్నారు. మాంసం కొనేటప్పుడు ఏ చిన్న అనుమానం వచ్చినను వెంటనే సంబందిత అధికారులకు ఫిర్యాదు చేయాలి.

### పలు చికన్ సెంటర్లలో లోపించిన పరిశుభ్రత..

సంబందిత అధికారుల పర్యవేక్షణ లోపించడంతో వ్యాపారులు పరిశుభ్రత ప్రమాణాలను పాటించడం లేదు. దీంతో చికెన్ షాపుల పరిసరాలలో ముక్కుపుటాలు అధిరిపోయే పరిస్థితులు దాపురించాయి. డబ్బు కక్కుర్తితో చికెన్ విక్రేతలు కోళ్ళ నుండి వచ్చే వ్యర్థాలను సేకరించి షాపుల్లో నిల్వు ఉంచి చేపల పెంపకందారులకు విక్రయిస్తుండడంతో వ్యర్థాల నుండి వచ్చే దుర్వాసనతో ఆ పరిసర ప్రాంతంలోని ప్రజల ఆరోగ్యాలపై తీవ్ర



ప్రభావం చూపుతుంది. దీనికి తోడు విక్రయించగా మిగిలిన చికెన్ ను ఫ్రిడ్జ్ లో భద్రపరచి మరుసటి రోజు విక్రయిస్తుండడం గమనార్హం అలాగే చికెన్ పై, చికెన్ కట్ చేసే మొద్దుపై ఈగలు, దోమలు, దుమ్ము దూళి ముసురుచున్నను ఏ మాత్రం జాగ్రత్తలు పాటించక ఈ పరిస్థితులపై ప్రశ్నిస్తున్న వినియోగదారులపై దాడులు చేస్తున్న సంఘటనలు లేక పోలేదు. వెంటనే సంబందిత అధికారులు స్పందించి మటన్, చికెన్ విక్రయ కేంద్రాలపై అకస్మిక దాడులు జరిపి నాసిరకం మాంసాన్ని విక్రయిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని తేలిపోయింది

**- బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేసిందన్న కవిత**

**- కాంగ్రెస్ తన అసమర్థతను చాటుకుందని విమర్శ**

**- సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హెూదా ఇవ్వలేదన్న కవిత**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని మరోసారి స్పష్టమైందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై ఆమె స్పందిస్తూ, తెలంగాణకు బీజేపీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్‌లకు రాష్ట్రం నుంచి చెరో ఎనిమిది మంది ఎంపీలు ఉన్నప్పటికీ, రాష్ట్రానికి సాధించింది మాత్రం ఏమీ లేదని అన్నారు. తెలంగాణకు నిధులు తీసుకురావడంలో కాంగ్రెస్ తన అసమర్థతను చాటుకుందని ఆమె మండిపడ్డారు. తెలంగాణకు సంబంధించి ఒక్క అంశానికి కూడా బడ్జెట్‌లో కేటాయింపులు జరపలేదని కవిత విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హెూదా ఇవ్వలేదని, సమ్మక్క - సారక్క జాతరకు జాతీయ హెూదా కల్పించలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రూ. 1.50 లక్షల కోట్ల మేర వడ్డీలేని రుణాలు ఇస్తామని కేంద్రం చెప్పిందని, అందులో తెలంగాణకు వచ్చేలా చూడాలని రేవంత్ రెడ్డికి ఆమె సూచించారు.

సుదీర్ఘ డిమాండ్ అయిన ఐఐఎం ఏర్పాటుపై కేంద్రం నిర్ణయం తీసుకోకపోవడం సరికాదని కవిత అన్నారు. ఉపాధి హామీకి నిధులు పెంచలేదని విమర్శించారు. రైతాంగం, మహిళా సాధికారత, ప్రజా సంక్షేమం వంటి అంశాలపై కేంద్ర బడ్జెట్‌లో ప్రస్తావనే లేదని ఆమె విమర్శించారు. విద్యా రంగానికి కేవలం 2.5 శాతం అరకొర నిధులు కేటాయించారని అన్నారు. విద్యా రంగానికి కనీసం ఆరు శాతం నిధులు కేటాయించి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు పసుపు బోర్డును ఏర్పాటు చేశామని చెప్పుకుంటున్న బీజేపీ ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పసుపు బోర్డు తరహాలోనే పని చేసే స్పైసెస్ బోర్డు, టీ బోర్డు, కాఫీ బోర్డు, రబ్బర్ బోర్డులకు నిధులు కేటాయించిన కేంద్రం, పసుపు బోర్డుకు మాత్రం పైసా కేటాయించలేదని అన్నారు. పసుపు బోర్డుకు నిధులు కేటాయించకపోవడం ద్వారా నిజామాబాద్ రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తోందని కవిత మండిపడ్డారు.



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588